శివరాత్రి సందర్భంగా పండ్లు పంపిణీ



నవతెలంగాణ-జోగిపేట

మహాశివరాత్రి పండగను పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం జోగిపేట పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం వద్ద అందోల్ జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్ 12వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు ఆధ్వర్యంలో ఉపవాస దీక్ష దారులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీయేడు లాగే ఈ సంవత్సరం కూడా ఆలయం వద్ద భక్తుల కోసం పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిట్యాల మధు, నాగులపల్లి దశరథ్, బందిగి శ్రీను, శంకర్, పిట్ల పాపయ్య, రాజశేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 1

సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్

శనివారం | 09 మార్చి 2024 | www.navatelangana.com

డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవం



నవతెలంగాణ-జోగిపేట

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రమేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల మహిళా అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో దూసుకుపోతున్నా రన్నారు. భారతవానికి మహిళలు ఎంతగానో సేవలు చేస్తున్నారని.. మహిళల పట్ల గౌరవ మర్యాదలు కలిగి ఉండాలని, మహిళా గొప్పతనాన్ని విద్యార్థులకు సూచించారు. అనంతరం కళాశాల ఎన్ఎస్ఎస్ మహిళా విభాగపు ప్రోగ్రాం ఆఫీసర్ ఏ. అనసూయ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. అడవి రాజు, మహిళా అధ్యాపకులు ఆర్. లలిత ,పి.సుప్రియ, శైలజ శ్రీ ప్రియ, దేవి ,రేష్మ దేవి ఇతర బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



కొప్పోల్ ఆలయ అభివృద్ధికి కృషిచేస్తా

- త్వరలో కొప్పోల్‌కు బీటీ రోడ్డు
- ఎమ్మెల్యే సంజీవరెడ్డి..

నవతెలంగాణ-పెద్దశంకరంపేట

శ్రీ కొప్పోల్ ఉమాసంగమేశ్వర ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం దక్షిణ కాశీగా పేరుగాంచిన మండలపరిధిలోని శ్రీ కొప్పోల్ ఉమా సంగమేశ్వర ఆలయంలో కొప్పోల్ జాతర ఉత్సవాల సందర్భంగా స్వయంభులింగంగా వెలసిన శివలింగానికి ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. కాగా ఆలయకమిటీ సభ్యులు పూజారులు ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖేడ్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొప్పోల్ ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానని కొప్పోల్ దేయాలయానికి బీటీ రోడ్డు మంజూరయిందని త్వరలో బీటీ రోడ్డు పనులు పూర్తి చేస్తామన్నారు. ఖేడ్ నియోజక వర్గంలో 75 శాతం రోడ్డు పనులు పూర్తి చేస్తానన్నారు. అనంతరం కొప్పోల్ ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపు, పోలీస్ క్యాంపు, రెవెన్యూ క్యాంపులను పరిశీలించి జాతర ముగిసే వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులకు ఆలయకమిటీ సభ్యులు పూలమాలలు షాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పద్మ బాపిరాజు, రాజశేఖర్రెడ్డి, శంకరయ్య, పరమేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధు, నాయకులు నారాగౌడ్, సంగమేశ్వర్, ఆర్ఎస్ సంతోష్, తదితరులున్నారు.



'ఉపాధి' బకాయిలను వెంటనే ఇవ్వాలి

- పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలి.
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నర్సిములు

నవతెలంగాణ-కొండాపూర్

పెండింగ్‌లో ఉన్న 8 వారాల ఉపాధి హామీ బకాయి డబ్బులను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.నర్సిములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కొండాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పలు ఉపాధి హామీ పని ప్రదేశాల్లో పర్యటించారు. ఈ సంద ర్భంగా నర్సిములు మాట్లాడుతూ.. ఉపాధి హామీలో అనేక మార్పులు చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని.. కూలీలు గద్దె దించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర సాఫ్ట్‌వేర్‌ను కేంద్రం చేతిలోకి తీసుకొని పనుల్లో అనేక మార్పులను చేస్తున్నదని మండి పడ్డారు. జియో ట్యాగింగ్ పేరుతో వర్క్ ఐడి దగ్గర ఫోటోలు దింపే సిస్టం వల్ల కూలీలకు, ఫీల్డ్ అసిస్టెంట్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో కూడా నిధుల్ని తగ్గిస్తూ వస్తున్నదన్నారు. పెట్టిన బడ్జెట్ కూడా గత ఏడాది చేసిన పనులకే సరిపోయే విధంగా ఉన్న దని దుయ్యబట్టారు. రెండు లక్షల కోట్లు ఉపాధి హామీకి కేటాయిస్తే తప్పా.. ఉపాధి పనులు దొరికే పరిస్థితి లేద న్నా రు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పదే ండ్ల కాలంలో పనిముట్లు, టెంట్లు, మంచినీరు, మెడికల్ కిట్ల లాంటి సౌకర్యాల్ని కట్ చేసిందన్నారు. 8 వారాలుగా కూ లీలు పనిచేస్తే 15 రోజుల లోపల ఇవ్వాల్సిన కూలీ డబ్బు లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రభుత్వాలను ప్రశ్నించారు. పేదలైన కూలీలు డ్వాక్రా చిట్టీలు కట్టుకోవడం, ఇతర ఖర్చు లకు అప్పులు చేయాల్సి వస్తుందన్నారు. కాబట్టి వెంటనే ఎనిమిది వారాల బకాయిలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రోజుకు రూ.800 కూలీ ఇస్తే తప్ప పెరిగిన ధరలకు అను గుణంగా కూలీలు బతికే పరిస్థితి లేదన్నారు. ఏడాదిలో 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బకాయి డబ్బులు వెంటనే ఇవ్వకుంటే ఆందోళన చేపడతా మని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో రాములు, ఆంజనేయులు, మల్లేశం, రాములు, రసూల్, పాండు, మల్లేశం, శేఖ ర్, లక్ష్మి, సుగుణమ్మ, వెంకటయ్య, రత్నయ్య పాల్గొన్నారు.


ఆలయానికి మైక్ సెట్ అందజేత



నవతెలంగాణ-నిజాంపేట

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాంపూర్ గ్రామంలోని పెద్దమ్మ ఆలయానికి గ్రామ మాజీ సర్పంచ్ జెల్లా రజిత లక్ష్మణ్ గౌడ్ శుక్రవారం మైక్‌సెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ దేవాలయానికి మైక్ సెట్ లేకపోవడంతో తన వంతు కృషిగా మైక్ సెట్ ను అందజేయడం జరిగిందన్నారు. దాతలు ఎవరైనా గ్రామ అవసరాల కోసం వారికి తోచిన వస్తువులను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రుద్రారం భూమా గౌడ్, జెల్లా వెంకట్ గౌడ్, బాలరాజు గౌడ్, చంద్ర గౌడ్, స్వామి,సిద్దయ్య,కేశాల రాములు, పొన్నబోయిన యాదగిరి, రాములు, బాలయ్య, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-కొండాపూర్

ట్రాక్టర్ ఫైనాన్స్ చెల్లించడంలేదని నిర్వాహకులు ట్రాక్టర్‌ను లాక్కెళ్లడంతో మనస్తాపానికి గురై ఓ వ్యక్తి ఆత్మచేసుకున్నాడు. ఈ ఘటన కొండాపూర్ మండలంలోని అలియాబాద్ గ్రామంలో శుక్రవారం జరిగింది. ఎస్ఐ హరిశంకర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. అలియాబాద్ గ్రామానికి చెందిన హరిజన్ శ్రీనివాస్(45) సంగారెడ్డిలోని టీవీఎస్ ఫైనాన్స్‌లో రూ.2,00,000 డౌన్ పేమెంట్ చెల్లించి.. మిగతా డబ్బులకు లోన్ తీసుకొని ట్రాక్టర్‌ను కొనుగోలు చేశాడు. ఆరు నెలలకొకసారి రూ.90,000 చొప్పున మూడుసార్లు కిస్తీలు క్రమం తప్పకుండా చెల్లించాడు. ఆ తర్వాత శ్రీనివాస్ అనారోగ్యానికి గురవడంతో రూ.3,00,000 ఆసుపత్రిలో ఖర్చు అయ్యాయి. దాంతో ట్రాక్టర్ వాయిదా డబ్బులు సకాలంలో చెల్లించలేకపోయాడు. ఈ క్రమంలో ఫైనాన్స్ వారు.. ఆ ట్రాక్టర్‌ను శ్రీనివాస్ దగ్గర నుంచి తీసుకెళ్లారు. దాంతో తీవ్ర మనస్తాపానికి గురైన అతడు గ్రామ శివారులో ఉన్న వరిపొలంలో గల చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య హరిజన్ మంజుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని తోటపల్లి గ్రామ శివారులోని మోయతుమ్మెద వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించినట్టు శుక్రవారం ఎస్ఐ క్రిష్టారెడ్డి తెలిపారు. పట్టుకున్న ఇసుక ట్రాక్టర్‌పై కేసు నమోదు చేశామని ఎస్ఐ వెల్లడించారు.

11న ఇందిరమ్మ ఇళ్లు షురూ

- ఎదురు చూసిన పేదలకు వరం
- తొలి దశలో సొంత జాగ ఉన్నోళ్లకే
- ఇళ్ల నిర్మాణానికి మార్గదర్శకాలు
- నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు
- 11న లబ్దిదారులకు మంజూరీ పత్రాల అందజేత
- 400 చదరపు అడుగుల్లో ఇంటి నిర్మాణం
- ఇందిరమ్మ పథకం కింద రూ.5 లక్షల ఆర్థిక సాయం

ఆరు గ్యారంటీల్లో మరో పథకం 11న షురూ కానుంది. ఇళ్లులేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పథకం పేరిట రాష్ట్ర ప్రభుత్వం మరో సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్టనుంది. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసిన అర్జీదారుల్లో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు కానుంది. తొలి దశలో సొంత స్థలం ఉన్న వాళ్లకు మాత్రమే ఇళ్లు మంజూరు కానున్నాయి. రెండో దశలో ఇంటి స్థలాలతో కూడిని ఇళ్ల మంజూరు ప్రక్రియ చేపట్టనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. 400 చదరపు అడుగుల్లో ఇంటిని నిర్మించుకునేలా ప్రభుత్వం డిజైన్ చేసింది. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం ఇప్పటికే మార్గదర్శకాలొచ్చాయి. తెల్ల రేషన్‌కార్డు కల్గిన పేదలు స్థలముండి ఇళ్లు కట్టుకోలేని స్థితిలో ఉన్న వాళ్లకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం మంజూరీ పత్రాల్ని అందజేయనున్నారు. ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించనుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో వేలాది మంది ఇళ్లులేని పేదల సొంతింటి కళ నెరవేరనుంది.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం దూసుకుపోతుంది. ఇప్పటికే పలు సంక్షేమ పథకాల్ని అమలు చేస్తున్న ప్రభుత్వం తాజాగా మరో కీలకమైన పథకానికి శ్రీకారం చుట్టనుంది. ఈ నెల 11న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించనుంది. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వాటిని ప్రత్యేక వెబ్‌సైట్‌లో నమోదు చేసిన ప్రభుత్వం ఆయా పథకాలకు ఎవరెవరు అర్హులో గుర్తించింది. ఇప్పటికే రూ.500 గ్యాస్, 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ పథకాల్ని అమలు చేస్తుంది. తాజాగా ఇళ్లులేని పేదలకు ఇందిరమ్మ పేరిట ఇళ్లు నిర్మించే పథకాన్ని అమలు చేయబోతున్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేసిన ప్రభుత్వం ఇప్పటికే బడ్జెట్‌లో రూ.3 వేల కోట్లు కేటాయించింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లులేని పేదలకు లబ్దిచేకూనుంది.

నియోజకవర్గానికి రూ.3500 ఇళ్లు

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి అసెంబ్లీ నియోజకర్గంలో 3500 ఇళ్లను నిర్మించానున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం లబ్దిదారుల్ని గుర్తించింది. పాత మెదక్ జిల్లాలో 10 నియోజకవర్గాలున్నాయి. వీటిల్లో 35 వేల ఇళ్లు పేదలకు ఇళ్లు మంజూరుకానున్నాయి. అదనంగా హుస్నాబాద్, జనగాలం నియోజకవర్గంలోని కొన్ని మండలాలు కూడా సిద్దిపేట జిల్లాలో ఉన్నందున అదనంగా ఇంకొన్ని ఇళ్లు కూడా మంజూరు కానున్నాయి. సంగారెడ్డి జిల్లాలో పటాన్‌చెరు, సంగారెడ్డి, నారాయణఖేడ్, జహీరాబాద్, అందోల్ నియోజకవర్గాకు 17500 ఇళ్లు, మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాలకు 7 వేలు, సిద్దిపేట జిల్లాల్లో 10500 ఇళ్ల వరకు మంజూరు అయ్యే అవకాశముంది. మూడు జిల్లాల్లో ఆయా నియోకవర్గాల వారిగా ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల్లో అర్హుల్ని ఇప్పటికే గుర్తించారు.



రూ.5 లక్షల ఆర్థిక సాయం..

పేదలు ఇంటిని నిర్మించుకునేందుకు అవసరమైన రూ.5 లక్షల ఆర్థిక సహాయం చేయనున్నారు. ఇంటి నిర్మాణం కోసం సొంత స్థలం ఉండి ఇళ్లు కట్టుకోలేని పేదలైన అర్హుల్ని గుర్తించి ఇళ్లు మంజూరు చేయనున్నారు. ఒక్కో లబ్దిదారుడికి రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వం అందివ నుంది. ఇట్టి డబ్బుల్ని ఇంటి నిర్మాణ దశల్ని బట్టి మూడు నాలుగు దశల్లో లబ్దిదారుని బ్యాంకు ఖాతాలో జమ చేయన న్నారు. ప్రతి లబ్దిదారుడికి బెడ్‌రూం, హాల్, కిచెన్, బాత్‌రూం ఉండే విధంగా 400 చదరపు అడుగుల్లో ఇంటిని నిర్మించనున్నారు. ఇంటి నిర్మాణ పనుల్ని జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో ఇంజనీరింగ్ విభాగం ద్వారా మానిటరింగ్ చేయనున్నారు. సొంత ఇంటి స్థలం ఉన్న వాళ్లకు మాత్రమే తొలి దశలో ఇళ్లు మంజూరు చేస్తున్నారు. స్థలంలేక ఇళ్లులేక ఇబ్బందులు పడుతున్న వాళ్లకు రెండో దశలో ఇచ్చే అవకా శముంది. అయితే ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్లు కోసం దరఖాస్తు చేసుకున్న ఇళ్లులేని పేదలు గతంలో ఇందిరమ్మ ఇళ్లపథకంలో కానీ..? డబుల్ బెడ్‌రూం పథకంలో కానీ..? లబ్దిపొందకూడదు.

11న పథకం ప్రారంభం

ఈ నెల 11 ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనుంది. భద్రాచలం జిల్లాలోని భద్రాద్రిలో ఈ పథకాన్ని ప్రారంభించి రాష్ట్రమంతటా లబ్దిదారులకు మంజూరీ పత్రాలను అందజేయనున్నారు. ఉమ్మడి జిల్లాలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించి లబ్దిదారులకు పత్రాలను అందజేయనున్నారు. ఇప్పటికే సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ మూడు జిల్లాల కలెక్టర్లు, వివిద శాఖల అధికారులు లబ్దిదారుల జాబితాల్ని సిద్ధం చేస్తున్నారు. మంజూరు పత్రాలు అందజేసిన వెంటనే ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన పనులు ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

కేతకిలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

- సందర్శకులతో కిక్కిరిసిన ఆలయం
- దైవ దర్శనానికి 3 నుంచి 4 గంటల సమయం
- ఆలయంలో ప్రముఖుల పూజలు
- జహీరాబాద్ డీఎస్పీ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు





నవతెలంగాణ-ఝరాసంగం

తెలంగాణ రాష్ట్రంలో శైవ క్షేత్రాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందిన ఝరాసంఘం శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం తెల్లవారుజాము నుంచే దేవాలయానికి భక్తులు పోటెత్తారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర, కు చెందిన భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. పార్వతి సమేత సంగమేశ్వర స్వామి వారి దర్శనానికి వీఐపీ క్యూ లైన్ దర్శనం 3 గంటలు, సాధారణ దర్శనానికి 4 గంటల సమయం పట్టింది. అమృత గుండంలో భక్తులు స్నానాలు ఆచరించారు. అనంతరం గర్భగుడిలో గల పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. శివ దీక్షా పరులు 41 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో చేపట్టిన శివ దీక్షను విరమించి మొక్కులు చెల్లించుకున్నారు. జహీరాబాద్ డీఎస్పీ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా నిమిత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మానిటరింగ్ చేశారు. ప్రత్యేకించి పారిశుద్య కార్మికులు ఎప్పటికప్పుడు ఆలయ ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు.

పండ్లు, కొబ్బరికాయలు, పిల్లల ఆట వస్తువుల ధరలకు రెక్కలు..

మహాశివరాత్రి ని పురస్కరించుకొనీ ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులు ఉపవాసాలు చేస్తారు. తిరిగి సాయంత్రం స్వామివారిని దర్శించుకుని పండ్లు, పలహారాలతో ఉపవాసాలను విరమింప చేస్తారు. ఈ నేపథ్యంలో ఆలయ పరిసర ప్రాంతాలలో వెలసిన పండ్ల షాపులు, చిన్నపిల్లలు ఆడుకునే ఆట వస్తువుల ధరలు ఒకేసారి అమాంతంగా బగ్గుమన్నాయి. వామ్మో ఇవేమి ధరలు అంటూ సామాన్య ప్రజలు ఒకేసారి అవాక్కయ్యారు. ధరలు కట్టడి చేయడంలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం దీనికి కారణమని తెలుస్తోంది. అంతేకాకుండా ఆలయ పరిసర ప్రాంతాలలో వివిధ కిరాణా కొట్టులో ఎమ్మార్పీల కంటే ఎక్కువ ధరలకు సరుకులను అమ్ముతూ ధనార్జనే ధ్యేయంగా వ్యవహరించారు.

స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు..

మహాశివరాత్రి సందర్భంగా సంగమేశ్వర స్వామి వారినీ మాజీమంత్రి చంద్రశేఖర్, మాజీ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం, జహీరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ సభ్యులు బీబీ పాటిల్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్, మాజీ మండల అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, మాజీ సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వారికి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో గల శ్రీ సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకొని రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను, మాత శిశు సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల పోషక పదార్థాల పండ్లు, పప్పు ధాన్యాలు, ఆకుకూరలు, చూశారు. అంతేకా కుండా వివిధ ప్రభుత్వ పథకాలకు సంబం ధించిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్ బీఆర్ఎస్ మండలా ధ్యక్షులు వెంకటేశం, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ నీలా వెంకటేశం, మాజీ సర్పంచ్ బొగ్గుల జగదీశ్వర్, రుద్రప్ప పాటిల్, ఎంపీటీసీ విజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నా మ రవి కిరణ్, సంగమేశ్వర్ పాటిల్, బసవరాజ్ పాటిల్, ఎ ంపీ సంతోష్ పాటిల్, ఏజాస్‌బాబా తదితరులు పాల్గొన్నారు.



ఇదిలా ఉండగా దేవాలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని అగ్ని ప్రతిష్ట, గణపతి హెూమము, స్వామివారికి అభిషేకం, నిర్వహించారు. రాత్రికి లింగోద్భవ సమయంలో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాహక అధికారి శశిధర్ తెలిపారు. రాత్రి జాగరణ కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

ఆర్టీసీ దీర్ఘకాళిక సమస్యల పరిష్కారానికి కృషి

- రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- రూ.2 కోట్ల ఆధునికరణ పనులకు శంఖుస్థాపన



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

రాష్ట్ర ముఖ్యమంత్రితో చెప్పి ఆర్టిసి దీర్ఘకాళిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్‌లోని ఆర్టీసీ బస్టాండ్‌లో రూ.2 కోట్లతో చేపట్టే ఆధునీకరణ పనులకు మంత్రి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హుస్నాబాద్ ఆర్టీసీ బస్టాండ్ నుంచి రోజుకు 25,000 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారన్నారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా రెండు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో బస్టాండ్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం స్కీం ప్రారంభించిన నాటి నుంచి ఆర్టీసీ బస్టాండ్ లు మహాలక్ష్మిలతో కలకళలాడుతున్నాయని సంతోషం వ్యక్తే చేశారు. పథకం ప్రారంభమైన నుంచి నేటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 26 కోట్ల మంది మహిళలు ఉచితంగా టీఎస్‌ఆర్టీసీ బస్సులలో ప్రయాణించారన్నారు. ఉచిత ప్రయాణనికి నెలకు రూ. 350 కోట్లు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లిస్తున్నదన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త బస్సులను పెంచి, కొత్త బస్టాండ్లను నిర్మించు కుంటూ కొత్తగా రిక్రూట్మెంట్ కూడా చేయబోతున్నామన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా ఎన్నికై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పదవి పొంది ఆర్టీసీని పునర్జీవనం చేసి కొత్తగా రూపాయి కూడా లాస్ లేకుండా ముందుకు తీసుకెళుతున్నామన్నారు. గతంలో ఆర్టీసీ బస్సుల్లో 40 నుంచి 50 మరియు 60 శాతం ఆక్యుపెన్సి రేటు ఉండేదన్నారు. ప్రస్తుతం వందకు వందశాతం ఆక్యుపెన్సి రేటు పెంచుకున్నామన్నారు. 50వేల మంది ఆర్టీసీ కుటుంబ సభ్యుల సంక్షేమం ధ్యేయంగా కృషి జరుగుతుందన్నారు. ఎలక్షన్ కోడ్ వచ్చేలోపే గతంలో ప్రకటించిన బాండ్స్ పేమెంట్స్ ఇష్యు చేస్తామని తెలిపారు. చీఫ్ సెక్రటరీ మరియు ఆర్టీసీ ఎండితో కలిసి చర్చించి ఇతర సమస్యల పరిష్కారానికి జీఓ రూపంలో తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న, ఆర్టీసీ ఈడి సి. వినోద్ కుమార్, ఆర్ ఎం సుచరిత, సీతః భూపతి రెడ్డి, డీఎం వెంకటేశ్వర్లు సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు, పీసీసీ సభ్యులు కేడం లింగమూర్తి, చిత్తారి పద్మ, వెన్నరాజు, నాగారం మాజీ ఉపసర్పంచ్ సంగ కువార్ స్వామి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో మంత్రి పొన్నం ప్రత్యేక పూజలు





నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్, అక్కన్నపేట

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని హుస్నాబాద్ పట్టణంలోని సిద్దేశ్వర ఆలయం, మరకత లింగేశ్వర ఆలయాలను సందర్శించి.. అనంతరం హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామంలో గల శ్రీ స్వయంభు రాజరాజేశ్వర స్వామిని మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. శివుని దయలతో ప్రజలందరూ ఆనందంగా జీవించాలని కోరుకున్నట్టు తెలిపారు. హుస్నాబాద్ నియోజ కవర్గంలో దాదాపు 70 శివాలయాలు ఉన్నాయనీ, వాటి అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో కేడం లింగమూర్తి, బంక చందు, చిత్తూరు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే అక్కన్నపేట మండలం కేశవాపూర్ గ్రామంలోని గుట్టపై గల శివాలయంలో ఆలయ కమిటీ చైర్మెన్ ముత్తినేని రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పెద్ది రవీందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అర్చకులు కందారపు రమేశాచార్యులు ఆధ్వర్యంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి రూ:25 లక్షలు కేటాయించాలని రమేశా చార్యులు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. శివాలయం , వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాలా అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తానని, రాబోవు రోజుల్లో ఈ ఆలయాలు అభివృద్ధిలో దూసుకుపోతాయని హామీ ఇచ్చారు. తదనంతరం ఆలయ నిర్వాహకులు పొన్నం ప్రభాకర్‌కు సన్మానం చేశారు. ఈ కార్యక్ర మంలో అక్కన్నపేట మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, హుస్నాబాద్ మండల అధ్యక్షుడు బంక చందు, హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, అక్కన్నపేట మండల యూత్ అధ్యక్షుడు పాంద్రాల దాము, మాజీ సర్పంచ్ గంధపు రమేష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రమణాచారి, చౌటపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు పులికాశి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ-వట్‌పల్లి

మండల కేంద్రమైన వట్‌పల్లిలో నేటి(శనివారం) నుంచి ప్రారంభం కానున్న వెంకట కాజా దర్గా ఉరుసు ఉత్సవాల ఏర్పాట్లను జోగిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్.. వట్పల్లి ఎస్సై కోటేశ్వరరావుతో కలిసి శుక్రవారం పరిశీలించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులను కల్పించాల్సిన బాధ్యత దర్గా ట్రస్టు నిర్వాహకులపై ఉన్నదన్నారు. ఏడుపాయల జాతర కూడా కొనసాగుతున్న నేపథ్యంలో ఈ జాతరకు వచ్చే భక్తుల కోసం సంగారెడ్డి డిపో అధికారులు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్టు తెలిపారు. నారాయణఖే డిపో నుంచి సదాశివపే టకు రోజుకు మూడు ట్రిప్పులు బస్సు తిరుగుతున్నదన్నారు. ఆటోవాహనదారులు రహదారుల మీద నిలుపుతూ ఇతరులకు ఇబ్బంది పెట్టొద్దన్నారు. జాతర పూర్తయ్యే వరకు గొర్రెకల్లు వెళ్లే రోడ్డు పక్కన ఉన్న వ్యవసాయ భూమిలో పార్కింగ్ చేసుకోవాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నట్టు చెప్పారు. మంత్రి దామోదర రాజనర్సింహ పర్య టన కూడా నేడే ఉండడంతో పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉదయం 12 గంటల ప్రాంతంలో మంత్రి దర్గాను దర్శించి గంధం మొక్కును చెల్లించుకుంటారన్నారు.

కామ్రేడ్ వెంకటేశం ఆశయ సాధనకు పోరాడాలి

సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చేర్యాల పట్టణ మాజీ కార్యదర్శి కామ్రేడ్ రాళ్లబండి వెంకటేశం ఆశయ సాధన కోసం చేర్యాల ప్రాంత పార్టీ శ్రేణులు అలుపెరుగని పోరాటాలు నిర్వహించాలని సీపీఐ(ఎం)సిద్దిపేట జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. కామ్రేడ్ రాళ్లబండి వెంకటేశం 9వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం చేర్యాల పార్టీ కార్యాలయంలో వెంకటేశం చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. కామ్రేడ్ రాళ్ల బండి వెంకటేశం చేర్యాల ప్రాంత పార్టీ, కార్మిక సంఘాలను ఐక్యం చేసి సుదీర్ఘ కాలంగా ప్రజా పోరాటాలు నిర్వహించి గ్రామ గ్రామాన కార్మిక సంఘాలను ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఎన్ని ఆటుపోట్లు వచ్చిన మనో నిబ్బరంతో పార్టీని ముందుకు నడిపించడంలో ఈ ప్రాంతంలో బలమైన పోరాటాలు నిర్వహించడంలో ఆయన కృషి మరువలేనిదన్నారు. విప్లవ జోహార్లు తెలియజేస్తూ ఆయన ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులంతా పట్టుదలతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, పట్టణ కార్యదర్శి, వెంకటేశం తనయుడు రాళ్ల బండి నాగరాజు, నాయకులు పోలోజు శ్రీహరి, బండ కింది అరుణ్ కుమార్, ముస్త్యాల ప్రభాకర్, ఇప్పకాయల శోభ, బోయిని మల్లేశం, మేర్గోజు సత్యనారాయణ, ఎండి అజ్గర్, రాళ్ల బండి భాస్కర్, తొడంగల రామచంద్రం, బొంగోని భాస్కర్, ఎర్రబోసు అశోక్, రాళ్ల బండి చందు, ఇప్పకాయల శోభ, రంజిత్ రెడ్డి, మంచాల నారాయణ, మేర్గోజు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
శనివారం | 09 మార్చి 2024 | www.navatelangana.com

దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు



నవతెలంగాణ-బొల్లారం

దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అంతిరెడ్డిగారి బాలసుబ్రహ్మణ్యం రెడ్డి అన్నారు. గాంధీనగర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బసవరాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని.. ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో కూడా చలివేంద్రం ఏర్పాటు చేశారని ఈసారి మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేసిన బసవరాజు కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాజిపల్లి కిరణ్, నాగరాజు,అమరాజ్ దూబే, విక్రమ్, సంపత్, సాయి, మహాదేవ్, శివ, సునీల్, అనిల్ మాజీ వార్డు సభ్యులు కాటారం చంద్రశేఖర్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

రేజింతల్ ఆలయంలో బి.బి పాటిల్ ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రేజింతల్ స్వయంభు సిద్ధివినాయక ఆలయంలో జహీరాబాద్ ఎంపీ బిబి పాటిల్ తనయుడితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. గర్భ గుడిలో స్వామివారికి హారతి అభిషేకలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా ఎంపీని ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించి.. శాలువాతో సన్మానించారు.



ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్‌లోని రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరిపారు. కాలనీ మహిళల ఆధ్వర్యంలో కమ్యూనిటీ భవనంలో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామ చంద్రాపురం, భారతినగర్ కార్పొరేటర్లు పుష్ప, సింధు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు కేక్ కట్ చేసి కాలనీ మహిళలతో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్లు మాట్లాడుతూ రామచంద్రారెడ్డినగర్ కాలనీలో మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం అందరూ కలిసిమెలిసి నిర్వహించుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కాలనీ మహిళలకు తాము ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటూ వారి అభివృద్ధికి దోహదపడతామని అన్నారు. ఈ సందర్భంగా మహిళలు వివిధ క్రీడా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీగా మల్లేష్ పటేల్

నవతెలంగాణ-పుల్కల్

మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ ఆధ్వర్యంలో మల్లేష్ పటేల్‌ను ఆ సంఘం రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీగా శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్లేష్ పటేల్ మాట్లాడుతూ.. మున్నూరు కాపులను ఏకతాటిపైకి తేవడమే కాకుండా.. తమ స్వంత ఖర్చు లతో నిరుపేదలకు కరోనా సమయంలో ఉచితంగా నిత్యవ సర సరుకులను అందజేసినట్టు చెప్పారు. అంతేకాకుండా తాను నియోజకవర్గ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు 34 మంది నిరుపేద మహిళలకు పట్టు చీరలు అందజేశానన్నారు. ఐదు గురు కరోనాతో మృతి చెందితే తన సొంత డబ్బులతో దహన సంస్కారాలు చేయించినట్టు తెలిపారు. నియోజక వర్గంలో ఉన్న అన్ని మండలాల్లో ప్రతీ గ్రామంలో కమిటీలు వేసి మండలాల వారీగా అధ్యక్షులను నియమించినట్టు తెలి పారు. రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపులకు ప్రత్యేక నిధులు కేటాయించి రాజకీయాల్లో అవకాశాలు కల్పించాలన్నారు. త నపై నమ్మకంతో రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీగా ఎంపిక చేయడం పట్ల అధ్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు. నమ్మకంతో ఇచ్చిన ఈ పదవిని వమ్ము చేయకుండా మున్నూరు కాపుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు.



పండ్ల దుకాణాల్లో తగ్గిన గారికీ..

నవతెలంగాణ-న్యాల్‌కల్

శివరాత్రి పండుగ సందర్భంగా గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు గంగ్వార్ చౌరస్తాలో ప్రతీయేడుపండ్ల దుకాణాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అయితే ఈసారి పండ్ల ధరలు పెరగడంతో గిరాకీ తగ్గుముఖం పట్టింది. ధరలు పెరగడం వల్లే గిరాకీ కాలేదని పండ్ల దుకాణాల నిర్వాహకులు చెబుతున్నారు.



రూ.10లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని హద్నూర్ గ్రామంలో రూ.10 లక్షల ఎస్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సీసీరోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు షకీల్, మల్లన్న, మాణిక్ రెడ్డి, నరసింహులు గ్రామస్తులు ఉన్నారు.

నేడు వట్‌పల్లి మండలంలో మంత్రి పర్యటన

నవతెలంగాణ-వట్‌పల్లి

వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నేడు(శనివారం) వట్‌పల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేపట్టనున్నట్టు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులురమేష్ జోషి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఉదయం 10.30 గంలకు పాల్వట్లలో, 11.00. గంటలకు రూ.2.60లక్షలతో సీసీరోడ్డు పనులకు, గొర్రెకల్ నుంచి గౌతాపూర్ వరకు రూ.1.30 లక్షలతో మెటల్ రోడ్డు పనులకు, మండల కేంద్రంలో మధ్యాహ్నం 12.00 గంటలకు 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి భూమిపూజ చేసి.. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేపట్టనున్నారని వారు చెప్పారు. ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొని మంత్రి పర్యటన విజయవంతం చేయాలని కోరారు.

ప్రజల జీవితాలతో చెలగాటం



పిరమిల్ పరిశ్రమ వ్యర్థాలతో నాశనమవుతున్న పంటపొలాలు

- భూగర్భ నీటి కాలుష్యంతో కిడ్నీ రోగాల బారిన ప్రజలు
- ఇప్పటికే 15 మందికి పైగా మృతి.. మరో 15 మందికి పైగా దయాలసిస్ సమస్య
- ప్రభుత్వమే ఆదుకోవాలని స్థానికుల వేడుకోలు

నవతెలంగాణ-జహీరాబాద్

కోహిర్ మండలంలోని దిగ్వాల్‌కు రసాయన పరిశ్రమ ఆ గ్రామానికి వచ్చినప్పుడు స్థానికులంతా సంతోషపడ్డారు. ఉద్యోగాలు వస్తాయని ఆశపడ్డారు. కానీ ఆ పరిశ్రమే వాళ్ల ప్రాణాలకు ప్రమాదమై కూర్చుంది. ఆ పరిశ్రమ నుంచి వెలువడుతున్న వ్యర్థాలతో భూగర్భ జలం కలుషితమై ఇప్పటికే కిడ్నీడలకు సంబంధించిన రోగాలతో ప్రజలు మంచాన బారిన పడుతున్నారు. ఉపాధినిస్తుందని ఆశ పడితే.. ప్రాణాలనే హరిస్తున్నదని పిరమిల్ పరిశ్రమపై స్థానికులు మండిపడుతున్నారు.

జహీరాబాద్ నియోజకవర్గంలోనే అత్యంత కాలుష్యాన్ని వెదజల్లుతున్న పరిశ్రమగా పిరమిల్ పేరు సంపాదించుకున్నది. ఈ పరిశ్రమ వ్యర్థాల వల్ల భూగర్భ జలాలు కలుషితమై.. చుక్కనీరు కూడా తాగడానికి వీల్లేకుండా మారుతున్నది. అంతేకాకుండా వాయు కాలుష్యం కూడా విపరీతంగా పెరిగిపోవడంతో.. స్థానికులను శ్వాస సంబంధిత వ్యాధులు ఇబ్బంది పెడుతున్నాయి. పరిశ్రమలోని వ్యర్థ జలాలను బయటకి వదలడంతో భూగర్భ జలాలు కూడా కలుషితమై గ్రామంలో తాగునీటి కరువు ఏర్పడింది. గ్రామంలో ఎక్కడ బోరువేసినా కెమికల్ కాలుష్యంతోనే నీరు వస్తుంది. ఈ కెమికల్ పరిశ్రమ వల్ల దిగ్వాల్, చిల్కపల్లి గ్రామంలోని పంట పొలాలు నాశనం అవుతున్నాయి. పంట కూడా సరైన దిగుబడి రాకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఇంత జరిగినప్పటికీ కంపెనీ యాజమాన్యం చూసిచూడనట్టుగా వ్యవహరిస్తున్నది. సీఎస్‌ఆర్ నిధులు కోట్లల్లో ఖర్చు చేస్తున్నామని పేపర్లలో లెక్కలు చూయిస్తున్నారు కానీ.. గ్రామానికి వస్తే అభివృద్ధి, సహాయక చర్యలు మాత్రం శూన్యమని స్థానికులు వాపోతున్నారు. గ్రామస్తులకు వైద్య సహాయం కోసం దిగ్వాల్ గ్రామంలో ఏర్పాటుచేసిన వైద్యశాలలో కనీస సిబ్బంది లేరు. దాంతో రోగులు జహీరాబాద్ కమ్యూనిటీ వైద్యశాలకు వెళ్లక తప్పట్లేదు. పరిశ్రమ కాలుష్యంతో ఇప్పటికే 15 మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు ప్రాణాలను కోల్పో గా.. మరో 15 మంది దయాలసిస్ బారిన పడ్డారు. కాగా మృతుల కుటుంబాలకు పరిశ్రమ యజమాన్యం కానీ ప్రభుత్వం కానీ నేటికీ రూపాయి కూడా చెల్లించకపోవడం గమనార్హం.

ఎన్జీటీ నిధులు ఏమయ్యాయి..?

పరిశ్రమ వదులుతున్న కాలుష్యంతో నష్టపోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలని, వారి కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకోవాలని గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టులో పరిశ్రమ యజమాన్యంపై నష్టపరిహారాన్ని వేశారు. కాగా ఆ డబ్బులు నేటికీ బాధితులకు అందడం ప్రశ్నార్థకంగా మారింది.

పిరమిల్ ఫౌండేషన్ పేరా పత్రాల స్వీకరణ ఎందుకు?

పిరమిల్ పరిశ్రమ తరపున పిరమిల్ ఫౌండేషన్‌లో పనిచేస్తున్నామంటూ కొందరు వ్యక్తులు గ్రామంలో తిరుగుతూ గ్రామస్తుల వద్ద రేషన్‌కార్డ్, ఆధార్‌కార్డు వంటి డాక్యుమెంట్లు తీసుకుంటున్నారని.. ఇది ఎందుకోసమో చెప్పాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఆ డాక్యుమెంట్లు ఇస్తేనే ఫిల్టర్ నీటిని అందిస్తామని.. ఇవ్వని వారికి నీరు సరఫరా చేయబోమంటూ వారు బెదిరిస్తున్నారని మండిపడ్డారు.

ఎన్జీవో పేరా మోసం...

అంతేకాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన యువత వద్ద తాము పిరమిల్ ఎన్జీవోకు సంబంధించిన వారిమంటూ నమ్మించి వివిధ రకాల పత్రాలు స్వీకరిస్తున్నారన్నారు. ఇంత మంది ప్రజలకు సహాయం చేస్తున్నామని ప్రభుత్వానికి చూపెట్టడానికే ఆ డాక్యుమెంట్లు తీసుకుంటున్నారు తప్పా.. వాస్తవానికి గ్రామంలో ఎవరికి ఎలాంటి సహాయం అంద డం లేదు. గ్రామంలోని భూస్వాములతో కుమ్మక్కై పేదల జీవితాలతో యాజమాన్యం చెలగాటమాడుతున్నదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దానికితోడు అన్ని పార్టీల రాజకీయ నాయకులు సీఎస్‌ఆర్ నిధుల కోసం, పార్టీ ఎన్నికల ఖర్చులకోసం ఆశపడి పెదవులు మూసుకుంటు న్నారని ఆరోపిస్తున్నారు. జిల్లా యంత్రాంగం సైతం అటువైపు కన్నెత్తి చూడటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు స్థాని కంగా పర్యటించాలన్నారు. పరిశ్రమ వ ల్ల రోగాలతో అలమటిస్తున్న ప్రజలను ఆదుకోవాలని, కిడ్నీ జబ్బులతో మృతిచెందిన కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. పరిశ్రమలో పర్మినెంట్ ఉద్యోగాలను కల్పించాలని దిగ్వాల్, చిలకాపల్లి గ్రామాలను కాపాడాలని కోరుతున్నారు.



కిటకిటలాడిన ఆలయాలు..













నవతెలంగాణ-పటాన్‌చెరు

మహాశివరాత్రిని పురస్కరించుకొని శుక్రవారం భక్తుల శివనామ స్మరణంతో దేవాలయాలు మారుమోగాయి. ఉదయం నుంచే భక్తులు పెద్దఎత్తున ఆలయాలకు తరలివచ్చి ప్రత్యేక పూజా కార్యాక్రమాల్లో పాల్గొన్నారు.

పటాన్‌చెరు డివిజన్‌తో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో తెల్లవారుజాము నుంచే భక్తులతో శివాలయాలు కిటకిటలాడాయి. పట్టణంలోని మహాదేవుని ఆలయం, రామలింగేశ్వర శిరిడి సాయి దేవాలయం, గణేష్ గడ్డ దేవాలయంతో పాటు ఇతర శివాలయాల్లో భక్తులు ముక్కులు తీర్చుకున్నారు. పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పట్టణంలోని మహాదేవుని ఆలయంలో సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్ సంగారెడ్డి వైకుంఠపురంలోని శివాలయాన్ని దర్శించుకుని అభిషేకం, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు నీలం మధు ముదిరాజ్ కు ఆశీర్వచనం అందజేశారు. మహాదేవుడు అందరిని సుఖ సంతోషాలతో చూడాలని దేవుని మొక్కుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాశివరాత్రి అందరి బతుకుల్లో వెలుగుల్ని ఇవ్వాలని ఆకాంక్షించారు ఆధ్యాత్మికంగా మహాశివరాత్రికి ఒక ప్రత్యేక స్థానం ఉందని ఉపవాసంతో జాగరణ చేసే భక్తులు ఎక్కువ మంది ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు అందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు చెప్పారు.

రామచంద్రాపురం : రామచంద్రాపురం, భారతినగర్ డివిజన్‌లో మరియు తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రామచంద్రారెడ్డినగర్ కాలనీలో గల శ్రీ శివ ఆంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మరియు రామ చంద్రాపురం, భారతినగర్ కార్పొరేటర్లు పుష్ప, సింధు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో ఎమ్మెల్యే, కార్పొరేటర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపాల్టీ చైర్మెన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మెన్ రాములు గౌడ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, ఆదర్శ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : మున్సిపాల్టీలో గల పురాతన కాశీనాథ్ మందిరం విశ్వనాథుడి సన్నిధిలో ఎమ్మెల్యే పట్లోల సంజీవ రెడ్డి, అనుపమ దంపతులు, డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్‌రెడ్డి మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారికీ ఆలయ పూజారి కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యేను కమిటీ సభ్యులు శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : మండల కేంద్రమైన జిన్నారంలో స్థానిక రామాలయం నుంచి నూతనంగా నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగ శివాలయం వరకు ప్రత్యేక ఊరేగింపు, శివపార్వతుల పల్లకి సేవ ఇతరత్రా ఆధ్యాత్మిక కార్యక్రమాలు అట్టహాసంగా చేపట్టారు. భజనలు కీర్తనలు, జాగరణ కార్యక్రమాలతో మండలంలోని అన్ని గ్రామాల్లో భక్తి పారవశ్యంతో కూడిన వివిధ కార్యక్రమాలు కొనసాగాయి. మండల పరిధిలోని జిన్నారం, కొడకంచి, మాదారం, సోలక్పల్లి, శివానగర్, వావిలాల, మంగంపేట, జంగంపేట, ఊట్ల, రాళ్లకత్వ, లక్ష్మీపతి గూడెం, నల్తూర్, కొర్లకుంట, మంత్రి కుంట, గడ్డపోతారం కిష్టయ్య పల్లి చెట్లపోతారం, అలీనగర్, ఖాజిపల్లి ప్రాంతాల్లో శివరాత్రి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన శివ భక్తులతో పాటు నాయకులు, యువకులు, మహిళలు, వృద్ధులు, పిల్లలు పాల్గొన్నారు.

సంగారెడ్డి : వాసవి క్లబ్స్ సంగారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ వాసవి మహాసంస్థాన్‌లోని శ్రీ రామలింగేశ్వర ఆలయంలో మహాశిరాత్రి పర్వదిన సందర్భంగా అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వీఎస్. చంద శ్రీధర్, వీఎస్ పుల్లూరి ప్రకాష్, వీఎస్‌నామ భాస్కర్, వీఎస్ చంద శ్రీదేవి, వీఎస్ నామ పద్మ, వీఎస్ కట్కమ్ నాగలక్ష్మి, వీఎస్ జ్యోతిర్మయి, ప్రసాద్, పూజారి, సభ్యులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని రేజింతల్ గ్రామంలో నూతన పునరి ర్మాణం చేసిన ఈశ్వర శివాలయంలో భక్తులు కిటకిటలాడారు. ఆలయంలో ఉదయం నుంచే పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. భక్తులు ఉపవాసాలు ఆచరించి శివలింగానికి కుటుంబ సమేతగా అభిషేకాలు చేశారు. హారతితో పండ్లు, పూలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. స్థానికులే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వినాయక స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

ఆత్మవిశ్వాసంతోనే ముందడుగు

- సవాళ్లను అధిగమించడంలో నిరంతర అభ్యాసం
- మహిళా దినోత్సవంలో సీసీఎంబీ శాస్త్రవేత్త డాక్టర్ విష్ణుప్రియ



నవతెలంగాణ-పటాన్‌చెరు

సమాజ హితం కోరి చేసే ఏ పనినైనా, మరొకరి సాయం కోసం ఎదురు చూడకుండా, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసి విజయం సాధించాలని సీసీఎంబీ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఆర్. విష్ణుప్రియ సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ లోని మహిళా విభాగం ఆధ్వర్యంలో 'ప్రపంచ మహిళా దినోత్సవాన్ని' శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉమెన్ లీడర్స్ ఫోరమ్, ఈ-క్లబ్, జీ-స్టూడియో, స్టూడెంట్ లైఫ్ సంయుక్త సౌజన్యంతో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ విష్ణుప్రియ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనకు ఎదురైన అనుభవాలను ఆమె విద్యార్థులతో పంచుకున్నారు. 1998లో వరికి వచ్చిన తెగులును అధిగమించి, అధిక దిగుబడి, పోషక విలువలతో కూడిన వంగడాన్ని రూపొందిం చడంలో ఎదురైన కష్ట నష్టాలను డాక్టర్ విష్ణుప్రియ వివరించారు. ఆత్మవిశ్వాసం ప్రాముఖ్యత, సవాళ్లను అధిగమించడంలో నిరంతర అభ్యాసం ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవడంతో పాటు వారి వారి అభిరుచులను దృఢ నిశ్చయంతో కొనసాగించేలా ఆమె ప్రేరేపించారు. ప్రతీ ఒక్కరు తమకు సమీపం లోని ఒక బాలికను గుర్తించి మార్చగలితే, ప్రపంచమే మారిపో తుందన్న విశ్వాసాన్ని విష్ణుప్రియ వ్యక్తపరిచారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న పోషకాహార నిపుణురాలు, డైటీషియన్ శుభాంగి తమ్మాళ్వార్, పోషకాహారం, ఆరోగ్యకరమైన జీవనం, నిత్య జీవనంలో అవసరమైన శారీరక వ్యాయామం గురించి చెబుతూ, వాటిని ఆహుతులతో చేయి స్తూ కార్యక్రమాన్ని సజీవం చేశారు. సమతుల ఆహారం సమయానికి తినాలని, పండ్లు, పండ్ల రసాలను విరివిగా తీసుకోవాలని, శీతల పానీయాలను దరి చేరనీయొద్దని, టీ, కాఫీ వంటివి అలవాటు ఉన్న వారు, రోజులో రెండుసార్లు. మాత్రమే తీసుకోవాలని, అవి తాగేటప్పుడు ఎటువంటి ఘనాహారం తీసుకోవద్దని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా, గాత్రం, అభినయాలతో పాటు గ్రామీణ భారతంలో మహిళా కార్మికులపై నివేదిక సమర్పణలో విద్యార్థినులు తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. వెంచర్ డెవలప్‌మెంట్ కోచ్ ఎస్ వీసి యామిని, తమ కంపెనీలో ఓ ఉద్యోగి నియామకంలో మహిళకా, లేదా పురుషుడికి ప్రాధాన్యం ఇవ్వాలా అన్న అంశంలో ఎదుర్కొన్న సంకటాన్ని ఈ సందర్భంగా వివరించారు. ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టీమాధవి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమం, మహిళా విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎన్.ప్రసన్నలక్ష్మి వందన సమర్పణ ముగిసింది. ఈ కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్‌ఆర్‌వర్మ పలువురు అధ్యాసకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అడుగడుగునా.. అడ్డంకులే..!

భక్తులపై, మీడియా ప్రతినిధులపై దురుసుగా ప్రవర్తిస్తున్న పోలీసులు



నవతెలంగాణ-కొల్చారం

ఏడుపాయల జాతరలో పోలీసులు భక్తులపై, మీడియా ప్రతినిధులపై విపరీత ధోరణితో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. భక్తుల రద్దీ తక్కువగా ఉన్నప్పటికీ జాతర మొదటి రోజైన శుక్రవారం పోలీసుల చర్యలతో, దురుసు ప్రవర్తనతో భక్తులు, మీడియా ప్రతినిధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మెదక్ డీఎస్పీ జారీ చేసిన పాస్‌లు ఉన్నప్పటికీ మీడియా ప్రతినిధులను కనీసం మీడియా పాయింట్ వద్దకు ద్విచక్ర వాహనాలపై వెళ్లకుండా అడ్డుకున్నారు. మీడియా ప్రతినిధులను అడ్డుకోవడంతోపాటు దేవాదాయ శాఖ సిబ్బందిని, సామాన్య భక్తులను కాలినడకన వెళ్లకుండా బారిగేట్‌లను ఏర్పాటు చేసి పోలీసులు అడ్డుకోవడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తుల పట్ల కూడా పోలీసులు దురుసుగా ప్రవర్తించడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అమ్మవారి దర్శనానికి వచ్చిన సమయంలో మీడియా ప్రతినిధులను పోలీసులు అడ్డుకోవడంతో మీడియా ప్రతినిధులు పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతరలో మొదటి రోజే ఇలా ఉంటే శని, ఆదివారాల్లో భక్తుల రద్దీ విపరీతంగా ఉండే అవకాశం ఉన్నందున పోలీసులు భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తించకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తించిన సంబంధిత పోలీసు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

నార్లపూర్‌లో తల్లి కూతుళ్లు అదృశ్యం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నార్లపూర్ గ్రామానికి చెందిన గోదూరి శ్యామల తన భర్త బాలరాజుతో గొడవపడి తన కూతురు రిషితతో కలసి మంగళవారం ఇంటి నుంచి వెళ్లిపోయుంది. శ్యామల ఆమె కూతురు రిషిత ఎంతకు ఇంటికి తిరిగి రాకపోవడంతో శుక్రవారం నిజాంపేట పోలీస్ స్టేషన్‌లో వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదృశ్యమైన శ్యామల, రిషిత ఆచూకీ తెలిసినచో 8008893659 సమాచారం అందించాలని కోరారు.

దుర్గామాతకు భక్త నీరాజనం

- ఏడుపాయల్లో జన జాతర
- ఏడుపాయల మంజీరలో భక్తుల పుణ్యస్నానాలు
- పట్టువసాస్త్రాలను సమర్పించిన ఎమ్మెల్యే, కలెక్టర్

నవతెలంగాణ-పాపన్నపేట

ఏడుపాయల వన దుర్గాదేవికి భక్తజనం నీరాజనాలు పలికారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ ఏడుపాయల వన దుర్గమాత ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఏడుపాయల జాతర మహోత్సవాలు అత్యంత ఘనంగా కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధిగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు దంపతులు , జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు హాజరై అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి ఏడుపాయల జాతర ఉత్సవాలను ప్రారంభించారు. శుక్రవారం ఉదయం దుర్గాదేవి ఆలయంలో మంగళ వాయిద్యం, అమ్మవారికి అభిషేకం, సుప్రభాత సేవ విశేష పూజలు నిర్వహించి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ఆలయ గర్భాలయంలోఅర్చకులు ఆర్ శంకర్ శర్మ, పార్థీవ శర్మ, రాజశేఖర్, మురళీధర్, రాము శర్మ ఉదయం అభిషేకం తదితర పూజలు నిర్వహించి, పట్టు వస్త్రాలను దుర్గా దేవి అమ్మవారికి వివిధ రకాల పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. దుర్గా మాత అమ్మవారికి బంగారు కిరీటం, మెడలో వజ్ర వైడూర్యాలతో తయారుచేసిన ముత్యాలహారం ఇతరత్రా నగలు అమ్మవారికి ధరించారు. కలెక్టర్ రాహుల్ రాజ్, చైర్మన్ బాలా గౌడ్, ఈఓ మోహన్ రెడ్డిలు జాతరలో నిరంతరం పర్యవేక్షించారు.

కోటికాంతులతో దర్శనమిచ్చిన అమ్మవారు

గర్భాలయంలో దుర్గామాత అమ్మవారు బంగారు హారాలతో దగదగలాడుతూ కోటి కాంతుల మధ్య అమ్మవారు భక్త జనావళికి దర్శనమిచ్చారు. అమ్మవారికి భక్తుల కుంకుమార్చన తదితర విశేష పూజలు, ఆలయ పూజారులు, వేద బ్రాహ్మణులు పండితుల ఘోషలతో ఆలయ పరిసర ప్రాంతాలు భక్తి పారవశ్యంతో దద్దరిల్లాయి. ఏడుపాయలకు రాష్ట్ర నలుమూలల నుంచే కాక పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్, తదితర రాష్ట్రాల నుంచి భక్తులు వివిధ వాహనాల్లో భారీ ఎత్తున తరలివచ్చారు.

తట్టబుట్టలతో తరలివచ్చిన భక్తులు

రెండు మూడు రోజులపాటు భక్తులు ఉండేందుకు వీలుగా తట్ట బుట్ట వంట సామాగ్రి మేకలు, గొర్రెలు, కోళ్లతో తరలివచ్చారు. ఏడుపాయల ప్రాంతంలో బండరాళ్ళ మధ్య చెట్లకింద విశాలమైన స్థలాల్లో టెంట్లు వేసుకుని గుడారాలు ఏర్పాటు చేసుకున్నారు. గుడారాలతో ఏడుపాయల ప్రాంతమంతా ఇప్పుడు జనారణ్యంచే మహానగరంగా తలపిస్తుంది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు ఏడుపాయలకు చేరుకొని మంజీరా నదీ పాయల్లో చెక్ డ్యాములు, షవర్ బాత్ స్నాన ఘట్టాల వద్ద పుణ్య స్నానాలను ఆచరించారు. భక్తులు భక్తిప్రపత్తులతో దుర్గాదేవి అమ్మవారి ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. భక్తులకు త్రాగు నీరుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మొబైల్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. జాతరలో భక్తులను ఆలరించేందుకు బేబీ డాన్స్ సర్కస్‌లు తదితర ఛాయాచిత్ర ప్రదర్శనలు ఏర్పాటయ్యాయి.

అధికారుల నిరంతర పర్యవేక్షణ

జాతరలో పోలీసులు భారీ బందోబస్తుతో శాంతి భద్రతలను పరిరక్షిస్తున్నారు. రెవెన్యూ వైద్య-ఆరోగ్యం, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యు ఎస్, విద్యుత్, అటవీశాఖ, అగ్నిమాపక, అబ్కారీ, ఫుడ్ సేఫ్టీ, డిపిఓ



ఆధ్వర్యంలో శానిటేషన్ సిబ్బంది తదితర శాఖలు ఏడుపాయల జాతరలో క్యాంపులు ఏర్పాటు చేసుకొని భక్తులకు సేవలు అందిస్తున్నారు. కలెక్టర్ రాహుల్ రాజ్, చైర్మన్ బాలా గౌడ్, ఈఓ మోహన్ రెడ్డిలు జాతరలో నిరంతరం పర్యవేక్షించారు. జాతర లో స్వీట్, హొటల్స్, బ్యాంగిల్ షాప్స్,కూల్ డ్రింక్స్ దుకాణలు, పెద్ద ఎత్తునబండారం షాప్స్ వెలిశాయి. అనంతరం ఆది యోగి ఉత్సవ మూర్తి వద్ద జ్యోతి ప్రజ్వలనచేసి జాతర ప్రారంభించారు. ఆర్టీసీ ఏర్పాటు చేసిన ఉచిత బస్సును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఉదయం నుంచే ఏడుపాయలకు భక్తుల రాక మొదలైంది. మంజీరా నదీ పాయల్లో భక్తులు పుణ్య స్నానమాచరిస్తున్నారు. పెద్ద ఎత్తున దుకాణాలు వెలిశాయి. ఆర్టీసీ వందలాదిగా ప్రత్యేక బస్సులు నడుపుతోంది.

కలెక్టర్, ఎమ్మెల్యేలను సత్కరించిన ఈవో

అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేయగా కమిటీ చైర్మన్ బాలాగౌడ్, ఈవో మోహన్ రెడ్డిలు శాలువాతో ఎమ్మెల్యే, కలెక్టర్‌ను సత్కరించారు. అడిషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, స్థానిక ఎంపిపి చందన ప్రశాంత్ రెడ్డిలు కుటుంబసమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. మరో అదనపు కలెక్టర్ రమేష్, ఆర్డీవో రమాదేవి అమ్మవారిని దర్శించుకుని జాతరఏర్పాట్లు పర్యవేక్షణ చేశారు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే

జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చూడాలని ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అధికారులను ఆదేశించారు. జాతర సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నడూ లేని విధంగా ఏడుపాయల జాతర ఉత్సవాలను ఈ సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం కోటి రూపాయలతో మమ అనిపించగా, కాంగ్రెస్ పభుత్వం నేడు రెండు కోట్ల రూపాయలతో అంగరంగ వైభవంగా ఏడుపాయల జాతర ఉత్సవాలను నిర్వహిస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, దేవాదాయ కమీషనర్ అనిల్ కుమార్, దుర్గామాత ను దర్శించుకొని ప్రత్యేక దర్శనం చేసుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రమాదేవి, డీస్పీ రాజేష్, సీఐలు కేశవులు, రేణుక రెడ్డి, ఎస్ఐ నరేష్, నాయకులు గోవింద్ నాయక్, ఏ శ్రీనివాస్. రమేష్, శ్రీకాంత్అప్ప, భారత్ పాల్గొన్నారు.

















బూరుపల్లి గ్రామంలో పైపులైన్ లీకేజీలు



- పట్టించుకోని గ్రామ పంచాయతీ కార్యదర్శి
- నీటి సమస్యను పరిష్కరించడంలో పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం

నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాల్సిన బాధ్యత ఉండగా, రోజు వందలాది వాహనాలు నడిచే మెయిన్ రోడ్‌లోనే రెండు పైప్‌లైన్ లీకేజీతో చుట్టూ బుడదమయంగా మారింది. నీటిలో కుక్కలు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. మండల పరిధిలోని బూరుపల్లి గ్రామంలో కామారెడ్డి, లింగంపేట్ వెళ్లే రహదారిలోనే రెండు పైప్‌లైన్‌లకు లీకేజీలు ఉన్న విషయాన్ని పంచాయతీ కార్యదర్శి వద్ద మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ వద్దకు ప్రజలు వెళ్లి పంచాయతీ



కార్యదర్శికి చెప్పినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రెండు చోట్ల లీకేజీల

వల్ల నల్లాలోకి పురుగులు. బురద నీరు వస్తుందని, దానితో ఎలర్జీ, అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నా పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడంలేదని ఆరోపించారు. గత నెల 23వ తేదీన మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా జిల్లాలో గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా సత్వరమే అవసరమైన మేర గ్రామాలలో బోరు మోటర్ రిపేరు చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసినా పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడంలేదని ఆరోపించారు. గ్రామంలో ఎస్సీ కాలనీలో రెండు నెలలుగా బోరు మోటర్ ఉన్న వాటర్ ట్యాంకు పైప్‌లైన్ కలెక్షన్ ఇవ్వాలని ఎస్సీ కాలనీవాసులు రెండు, మూడుసార్లు గ్రామపంచాయతీ వద్దకు వెళ్లి పంచాయతీ కార్యదర్శికి మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఎస్సీ కాలనీలో స్వచ్ఛమైన మంచినీరు ఉండగా మిషన్ భగీరథ నీరు తాగడం ద్వారా ప్రజలకు అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. తమ వార్డులలో సమస్యల గురించి పంచాయతీ కార్యదర్శికి ఎన్ని సార్లు చెప్పినా పై అధికారులకు దృష్టికి తీసుకెళ్తానని చెప్పడమే తప్ప సమస్య పరిష్కరించడంలో దృష్టి పెట్టడం లేదని కాలనీవాసులు ఆరోపించారు. మిషన్ భగీరథ నీరు తాగడంతో ప్రజలకు విష జ్వరాలు రావడంతో పాటు చిన్న పిల్లలకు జ్వరాలు, ఎలర్జీ వంటి సమస్యలు రావడంతో ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి వేలాది రూపాయలు ఖర్చవుతున్నాయని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీటిలో దుర్వాసన రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లా, మండల స్థాయి అధికారులు వెంటనే స్పందించి బూరుగుపల్లి గ్రామంలో పైపులైన్ లీకేజీలు, ఎస్సీ కాలనీలా వాటర్ ట్యాంక్ కలెక్షన్ వంటి సమస్యలను పరిష్కరించాలని, గ్రామంలో ప్రజలు సమస్యలు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోని పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పలువురు కోరుతున్నారు.

ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మహాశివరాత్రి వేడుకలను ప్రజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివ భక్తులు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపట్టారు. సాయంత్రం ఆయా దేవాలయాలకు వెళ్లి శివ భక్తులు ఉపవాస దీక్షలు విడిచారు. శివరాత్రి పర్వదిరాన్ని పురస్కరించుకొని ఆయా దేవాలయాల్లో శివనామ సమరిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. నర్సాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో ఉన్న శ్రీ కేతకి భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో బీజేపీ రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ కుటుంబ సమేతంగా మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

పాపన్నపేటలో ఘనంగా శివరాత్రి వేడుకలు

నవతెలంగాణ-పాపన్నపేట



పాపన్నపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మహాశివరాత్రి పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో తెల్లవారగానే మహాశివరాత్రి సందర్భంగా పుణ్య స్నానాలు ఆచరించి ఉపవాస దీక్షలు చేపట్టారు. ఇందులో భాగంగా వివిధ ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాపన్నపేటకు చెందిన భట్టు నాగరాజు మనవడిని పరమశివుడి రూపంలో అలంకరించగా పలువురిని ఆకట్టుకున్నాడు.

బీవీఆర్ఐటీలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు

- మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి
- విష్ణు విద్యాసంస్థల చైర్మన్ విష్ణు రాజు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీ రాజు ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో జరుగుతున్న ఈ బాజా విద్యుత్ వాహనాల పోటీలకు వచ్చిన మహిళలు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విష్ణు విద్యాసంస్థల చైర్మన్ విష్ణు రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు మహిళలు అన్ని రంగాలలో ముందుంటున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ భాజా రంగంలో మహిళల సంఖ్యను పెంచడం కోసం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళల కోసం రెండు కళాశాలను ప్రారంభించడం జరిగిందన్నారు. తమ కళాశాలలో మెకానికల్, ఎలక్ట్రికల్,, కెమికల్ ,బయో మెడికల్ , ఫార్మాసిటికల్ వంటి కోర్సులు ఉన్నాయన్నారు. 110 ఎకరాల విస్తీర్ణంలో తమ కళాశాల క్యాంపస్ ఉందని గో కార్ట్ ట్రాక్ ఆల్ టె రిప్రాన్ వాహనాల కొరకు ట్రాక్ నిర్మించడం



జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఆటోమొబైల్ పరిశ్రమ లో అత్యంత నిష్ణతులైన మహిళలు పాల్గొన్నారు. డిప్యూటీ జనరల్ మేనేజర్ రెనాల్ట్ నిస్సాన్ టెక్ మాట్లాడుతూ న్యాయం, గౌరవం, సమానత్వం, సహకారం, ప్రశంస కలిగి మహిళలను గౌరవించాలని మహిళలను తక్కువగా చూడ వద్దన్నారు. ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా ఆల్ టర్రైన్ రోడ్ ఎలక్ట్రిక్ బగ్గిష్ ఉమెన్స్ రేస్ మహిళలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్ దూబే, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ రిలేషన్స్ సతీష్ చంద్ర పరుచూరి, డాక్టర్ డి వి రాజు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ మనోనీత్ సింగ్ , డీజీఎం కాంతారావు, మేనేజర్ బాపిరాజు, ఏవోలు అశోక్ రెడ్డి, సురేష్ విద్యార్థులు పాల్గొన్నారు.



శివాలయాల్లో ప్రత్యేక పూజలు ఉపవాసాలు, జాగరణ

నవతెలంగాణ- కొల్చారం

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం శివాలయాల్లో భక్తుల శివనామస్మరణ మార్మోగాయి. మండల వ్యాప్తంగా ఆలయాల్లో తెల్లవారుజాము నుంచి భక్తి శ్రద్ధలతో శివుడికి ప్రత్యేక పూజలు చేసి ఉపవాస దీక్షలు చేపట్టారు. ఏడుపాయల జాతర ఉత్సవాల నేపథ్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో



ఉపవాస దీక్షలు చేపట్టారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని శివాలయాల్లో కొలువుదీరిన శివపార్వతులకు గణపతిపూజ, పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, అలంకరణ, విశేష అభిషేకం, రాత్రి లింగోద్భవకాలంలో రుద్రాభిషేకం, శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-వెల్దుర్తి: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండల వ్యాప్తంగా శివ భక్తులు భక్తి ప్రవతులతో ఉపవాస దీక్షలు చేశారు. సనాతన కాలం నుంచి కొనసాగుతున్న మహాశివరాత్రి పర్వదినాన శివనామ స్మరణిస్తూ భక్తిశ్రద్ధలతో పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి జాగరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పూజారులు తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవ తెలంగాణ-నిజాంపేట: మండల పరిధిలోని షౌకత్ పల్లి గ్రామానికి చెందిన కొంతం సత్తయ్య (55) మృతి చెందారు. విషయం తెలుసుకున్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మృతుని కుటుంబానికి రూ.5000ల ఆర్థిక సహాయాన్ని ఎమ్ఎస్ఎస్ఓ సభ్యుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో మడవత్ లాల్య ,సూర్య, రాజు, మేఘ్య, మల్లేశం అరవిందు, రాజు, రవీందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బుగ్గ రాజేశ్వర స్వామి ఆశీస్సులతో రాష్ట్రం బాగుండాలి

- కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

బుగ్గ రాజేశ్వర స్వామి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం ప్రజలు బాగుండాలని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు . శుక్రవారం నారాయణరావుపేట మండల కేంద్రంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా బుగ్గ రాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరమశివుని దయతో రాష్ట్రం అభివృద్ధి చెంది సంక్షేమ పథకాలు ప్రజలకు చేకూరాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగన్న కరుణాకర్, బిట్ల శ్రీనివాస్ , బొమ్మల యాదగిరి, బర్మా రామచంద్రం, రాజేశం గౌడ్, అంజిరెడ్డి, రాజ బహదూర్, కనకయ్య, మహిపాల్, రాజు, నరేష్,రాజ నరేందర్, మహేందర్, రాజు, అమర్, ప్రశాంత్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

మహా దేవున్ని దర్శించుకున్న మాజీ మంత్రి హరీశ్ రావు



నవతెలంగాణ-నంగునూరు

మహా శివరాత్రి సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గం నంగునూరు మండలం ఖాతా గ్రామంలోని సుప్రసిద్ధ మహిమాన్విత పుణ్య క్షేత్రం మహాదేవుని స్వామిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు శుక్రవారం సాయంత్రం దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు మండలానికి చెందిన తాజా, మాజీ ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు గౌరవించబడితేనే అభివృద్ధి

- స్వేరోస్ నెట్ వర్క్ జిల్లాధ్యక్షుడు ఉప్పులేటి బాబు



నవతెలంగాణ-బెజ్జంకి

మహిళలు ఎక్కడైతే గౌరవించబడుతారో, పూజింపబడుతారో అక్కడ సమాజ అభివృద్ధి జరుగుతోందని స్వేరోస్ నెట్ వర్క్ జిల్లాధ్యక్షుడు ఉప్పులేటి బాబు సూచించారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం సదర్భంగా మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రం, పోలీస్ స్టేషన్ యందు విధులు నిర్వర్తిస్తున్న మహిళ సిబ్బంది జయశీల, లక్ష్మి,సౌజన్యను స్వేరోస్ నెట్ వర్క్, కవ్వంపల్లి యువసేన, ఓరుగంటి యువసేన నాయకులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. మహిళ సిబ్బందిని శాలువ కప్పి సన్మానించడం అనందనీయమని ఎస్ఐ క్రిష్ణారెడ్డి,హెడ్ కానిస్టేబుల్ ఎల్లయ్య గౌడ్ నాయకులను అభినందించారు. బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, కవ్వంపల్లి, ఓరుగంటి యువసేన వ్యవస్థాపకులు కత్తి రమేశ్, బోనగిరి రాజు, యువకులు ఉప్పులేటి శ్రీనివాస్, బోనగిరి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు స్నేహితుల సన్మానం

అంతర్జాతీయ మహిళ దినోత్సవంలో తన స్నేహితులు మాజీ సర్పంచ్ ద్యావనపల్లి మంజులను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.స్నేహితులు సన్మానించడంతో మంజుల ఆనందం వ్యక్తం చేశారు.

మహాశివరాత్రిలో మతసామరస్యం



నవతెలంగాణ-సిద్దిపేట

మహాశివరాత్రి పర్వదినాన మత సామరస్యాన్ని చాటాడు జిల్లా రవాణా శాఖ సభ్యుడు ఇర్షాద్ హుస్సేన్. సిద్దిపేట పట్టణంలోని శివాలయాలకు వచ్చిన భక్తుల మన్ననలు చూరగొన్నాడు. ఉపవాసంలో ఉన్నవారితో పాటు భక్తులకు రకరకాల పండ్లు, పాలు అందజేశాడు. ఇర్షాద్ గత 12 సంవత్సరాలుగా ఇదే విధమైన సేవ చేస్తున్నాడు. శివాజీ జయంతి యాత్రలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తుంటాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతాల కంటే మానవత్వం గొప్పదని, సిద్దిపేటలో హిందూముస్లిం సోదర భావంతో ఉంటారని అన్నాడు. చాలా పవిత్రమైన మహా శివరాత్రి ఉపవాసం సందర్భంగా తాను చేపట్టిన కార్యక్రమానికి విశేషమైన స్పందన లభించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో 23 వార్డు బీఆర్ ఎస్ అధ్యక్షుడు యాదగిరి, యూత్ అధ్యక్షుడు సల్మాన్ , మధు , శేకర్, పిల్లి శ్రీను , గోపిశెట్టి ప్రకాష్ , మంతురి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

- ఎంపీటీసీ ఖమ్మం స్వరూప వెంకటేశం



నవతెలంగాణ-కోహెడ

మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోహెడ ఎంపీటీసీ ఖమ్మం స్వరూప వెంకటేశం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం 2లో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని అంగన్‌వాడీ టీచర్‌లు, ఆయాలు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, వీవోఏలను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ ప్రజలతో మమేకమై ఉండడం అభినందనీయమన్నారు. మహిళలను చైతన్య పరిచేందుకు పురుషులు సహకరించాలని ఆమె కోరారు. నేటి సమాజంలో మహిళలు ఉద్యోగిగా, రాజకీయ నాయకురాలిగా, ఇంటి పనులలో తదితర రంగాలలో ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం, బీసీ సంక్షేమ నాయకులు గోవిందు సురేష్, ఏఎన్ఎం మంజుల, ఆశాలు కొంకటి అశ్విని, వెల్దండి కవిత, పొన్నాల పుష్ప, అంగన్‌వాడీ టీచర్‌లు గొరిట్యాల విజయ, బొమ్మగాని తిరుమల, రాగుల రాజేశ్వరి, పి.కృష్ణకుమారి, ఆయాలు స్వరూప, బి.లక్ష్మి, పి.ప్రమీల, ఆర్.స్వర్ణలత, గ్రామసంఘం వీవోఏలు ఖమ్మం హేమలత, ఎం.సునీత, ఎం.లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల్లో భక్తుల సందడి



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో శివాలయాలు శివ నామంతో శుక్రవారం మార్మోగాయి. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా గజ్వేల్ ఉమామహేశ్వర దేవాలయం, పట్టణ శివాలయం, ప్రజ్ఞాపూర్‌లోని శివాలయంకు భక్తుల తాకిడి కనిపించింది. అదేవిధంగా వెంకటేశ్వర ఆలయం , శిరిడి సాయి ఆలయాలకు భక్తుల సందడి తాకిందని చెప్పాలి. ఈ కార్యక్రమంలో స్థానిక వంటేరు ఉమా గోపాల్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

ప్రజ్ఞాపూర్‌లో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన వంటేరు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని పార్వతేశ్వర నగర్‌లో శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి ఆలయం సందర్శకులతో కిటకిటలాడింది. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున 4 గంటల నుంచే అధిక సంఖ్యలో సందర్శకులు బారులు తీరారు. రాష్ట్ర ఎఫ్‌డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉపవాస దీక్షలో ఉన్న ప్రతి ఒక్కరికి పుచ్చకాయలను అందించారు. మధ్యాహ్నం మూడు గంటలకు పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మర్కంటి వరలక్ష్మి కనకయ్య, భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, ఉప్పల మెట్టయ్య, నాయకులు కుర్రె సాయి రెడ్డి, మెతుకు నరసింహులు, కుర్ర మహేందర్ రెడ్డి, ఎల్లేశం, కన్న యాదవ్, ఏల్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

శివాలయాలను దర్శించుకున్న మంత్రి పొన్నం



నవతెలంగాణ-కోహెడ

కోహెడ మండలంలోని సముద్రాల, గొట్లమిట్ట, వరికోలు గ్రామాలలోని శివాలయాలను రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గొట్లమిట్ట గ్రామంలోని శ్రీ వరసిద్ధి లింగేశ్వర దేవస్థానము పునరుద్ధరణ పనులను పరిశీలించారు. ఆలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే గ్రామంలో పలు సమస్యలను పరిష్కరించాలని, ఆలయ అభివృద్ధికి నిధులు సమకూర్చాలని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని ఆయనకు అందజేయగా సానుకూలంగా స్పందించారు. అనంతరం వరికోలు గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలు సుభిక్షంగా ఉండాలని శివుడిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, నాయకులు శెట్టి సుధాకర్, బందెల బాలకిషన్, వేల్పుల వెంకట స్వామి, చింతకింది శంకర్, గూడ స్వామి, అబ్దుల్ రఫీ, నంగునూరి శ్రీనివాస్, రాచూ రి శ్రీనివాస్, రాచూరి బుచ్చయ్య, బోయిని జయరాజ్, చాడ రాజమల్లారెడ్డి, సనత్, ఆయా గ్రామాల శివభక్తులు, గ్రామస్థులు, అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

కళ్యాణలక్ష్మి కింద రూ లక్ష, తులం బంగారం ఎప్పుడిస్తారు

- ఎమ్మెల్యే హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

పేదింటి ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక భరోసా, ఆర్థిక చేయూత కల్యాణ లక్ష్మి పథకం అన్న కాంగ్రెస్ పార్టీ రూ లక్ష, తులం బంగారం ఎప్పుడిస్తారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, 59 జీవో పట్టాలను లబ్దిదారులకు ఎమ్మెల్యే హరీశ్‌రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచారని, ఎన్నికల హామీలో ఇవ్వలేదని, అయిన పథకాన్ని అమలు చేశామన్నారు. కొత్త గా ఏర్పడ్డ ప్రభుత్వం మాట ఇచ్చారని, వాటిని ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. 59జీవో కింద పట్టా తీసుకోబోతున్న వారు మీ ఆస్తికి మీరు హక్కుదారులన్నారు. సిద్దిపేట అర్బన్ మండలంలో 50 మందికి 59 జీవో పట్టాలు, 29 మందికి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు సంపత్ రెడ్డి, నాయకులు మొయిజ్, రవీందర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అత్తర్ పటేల్ పాల్గొన్నారు.

మహిళల పట్ల వివక్షతను రూపుమాపడమే లక్ష్యం

- డిబిఎఫ్ రాష్ట్ర నాయకులు



నవతెలంగాణ-గజ్వేల్

మహిళల పట్ల ఉన్న వివక్షను బద్దలు కొట్టడమే అంతర్జాతీయ మహిళా దినోత్సవ ముఖ్య ఉద్దేశమని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రదాన కార్యదర్శి బ్యాగరి వేణులు తెలిపారు. శుక్రవారం గజ్వేల్ మండలం కొడకండ్ల, ప్రజ్ఞాపూర్‌లలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవం సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. మగవారికి ఎక్కువ జీతం, ఎక్కువ విలువ ఎలా ఇస్తున్నారో మహిళలకు కూడా ఎలాంటి పక్షపాతం లేకుండా వారితో సమానంగా జీతాన్ని, విలువను, గుర్తింపును ఇవ్వాలన్నారు. 1908లో న్యూయార్క్ సిటీకి చెందిన 15 వేలమంది మహిళలు తమకు పనిగంటలను తగ్గించాలని, పురుషులతో సమానమైన జీతాన్ని ఇవ్వాలని, ఓటు వేసే హక్కును కల్పించాలని కోరుతూ ప్రదర్శనలు నిర్వహించారన్నారు. ఆ ప్రదర్శన ఫలితంగా 1999లో జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడిందన్నారు. ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్, అమెరికా... ఇలా ఎన్నో దేశాల్లో ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రారంభమైందన్నారు. ఉపాధి హామీ వేతనాలలో వ్యత్యాసం లేకుండా ఆడ,మగ వారిని సమానంగా ఇవ్వడమనేది పొరాట ఫలితంగా సాధించుకున్నదన్నారు. గత 10 సంవత్సారాలు అధికారంలో ఉండి ఉపాధి హామికి నిధులు ఇవ్వకుండా దేశంలో మహిళలకు రక్షణ లేకుండా దాడులు, మతాల మధ్య మారణహోమాలు సృష్టించి ఎన్నికలప్పుడు మారువేశంలో వచ్చి మాయచేసి మళ్ళీ అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేస్తున్న వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

మహిళా దినోత్సవ సందర్భంగా వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-గజ్వేల్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ అధ్వర్యంలో గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ బాలికల వసతి గృహంలో విద్యార్థినీలకి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి నాచారం శేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం వున్న పరిస్థితుల్లో అమ్మాయిలకి రక్షణ లేకుండా పోయిందన్నారు. కేంద్రంలో ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో వున్నకానీ అమ్మాయిలకి రక్షణ ఇవ్వడంలో విఫలమైందన్నారు. అమ్మాయిలపై జరుగుతున్న దాడులు పెరుగుతున్నాయి కానీ తగ్గడం లేదన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే అమ్మాయిలపై దాడులు విచ్చల విడిగా జరుగుతున్నాయన్నారు. ఈ సమాజంలో అన్ని రంగాల్లో అమ్మాయిలు ముందు వున్న కూడా వారికి ఎలాంటి మద్దతు లేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 76 యేళ్ల పూర్తి అయినా కూడా ఇంకా అమ్మాయిలకి విలువ, రక్షణ, సమానత్వం లేదనీ అన్నారు. షీ టీమ్ లు పెట్టిన కూడా అవి నామమాత్రంగానే ఉన్నాయన్నారు. ఏళ్ల పోరాటానికి మహిళలకి కొన్ని హక్కులు వచ్చాయన్నారు. అవి ఎక్కడ అమలుకు నోచుకోలేదని వాపోయారు. మహిళా బిల్లులు పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన కూడా అవి అమలులో మాత్రం వెనక వుంది అన్నారు. ఎన్నికల్లో మహిళలు పాత్ర అతితక్కువన్నారు. చట్ట సభల్లో మహిళలకి ప్రత్యేక ప్రాతినిధ్యం ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం చిత్త శుద్దితో అమ్మాయి ల పై జరుగుతున్న ధాడులని అరికట్టలన్నారు. అమ్మాయిలపై దాడి చేస్తే కఠిన చర్యలు తక్షణమే అమలు అయ్యే చట్టాన్ని తీసుకురావాలని అన్నారు. మహిళలు అభివృద్ధి చెందుతేనే దేశం అభివృద్ధి జరుగుతుందన్నారు.ఈ వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలను నమ్మి ప్రజలు మోసపోవద్దు

- సైబర్ నేరాల పట్ల జాగ్రత్త ఉండాలి



నవతెలంగాణ-మిరుదొడి

మూఢనమ్మకాలు నమ్మి ప్రజలు మోసపోవద్దని బొంపల్లి ఎస్సై భువనేశ్వర్ అన్నారు. పోలీస్ కళాబృందంతో చైతన్య యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూఢనమ్మకాలు నమ్మొద్దన్నారు. మంత్రాలు తంత్రాలు అనే మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. నేడు కంప్యూటర్ యుగంలో టెక్నాలజీ ప్రపంచం ఎంతగానో వచ్చిందని తెలిపారు. ప్రజలు అపోవాలతో చిన్న చిన్న తగాదాలు తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా మత్తుపదార్థాలు గంజాయి వంటివి తీసుకున్నతో వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు. మత్తు పదార్థాలు తీసుకున్న సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో చిన్న పిల్లను ఎత్తుకుపోయే బీహార్ ఇతర రాష్ట్రాలకు చెందిన గ్యాంగ్ వచ్చాయని సోషల్ మీడియాలో పుకార్లు చేస్తున్నారని అన్నారు. ఎవరైనా అనుమానితులు కనబడితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సంఘవిద్రోహ శక్తులపై ప్రతిష్టంగా పోలీస్ శాఖ నిఘా వేసిందని తెలిపారు ఎవరైనా గుర్తుతెలియని వారు ఫోన్ చేసి బ్యాంకు వివరాలు, ఓటీపీ వివరాలు అడిగితే నమ్మి వారికి ఎలాంటి ఓటీపీల వంటివి చెప్పవద్దని తెలిపారు. ఫోన్లో వాట్స్అప్ ద్వారా లింకు వస్తే వాటిని ఓపెన్ చేయవద్దని తెలిపారు ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. గ్రామంలో వృద్ధులైన తల్లిదండ్రులను పోషించకుండా వారిని ఇబ్బంది పెడితే వెంటనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే వాహనాలు నడపాలని అన్నారు. గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ కళాబృందం సభ్యులు బాల, రాజు, తిరుమలయ్య, రవీందర్ ,భార్గవి, గ్రామస్తులు రాజేశ్వర్ భూపాల్ నర్సింలుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కొమ్మూరి



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్పెషల్ డెవలప్‌మెంట్ నిధుల నుంచి రూ.5 లక్షలు, ఎన్ఆర్ఈజీఎస్ నుంచి మరో రూ.5 లక్షలు మంజూరైనట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి నిరంతరం పాటుపడుతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం చైర్మెన్ పర్వటకం లక్ష్మారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, యూత్ కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ అధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్లు ముస్త్యాల దామోదర్, పాల్తియా శీను, బచ్చుల శ్రీనివాస్, చేర్యాల మండల మాజీ అధ్యక్షులు కొమ్ము రవి, మండల నాయకులు జీవన్ రెడ్డి, జెల్లా శ్రీనివాస్, కనక చంద్రం, శ్రీధర్ రెడ్డి, మహేష్, బండి కృష్ణ, హరిభూషణ్, తదితరులు పాల్గొన్నారు.

లకుడారంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం



నవతెలంగాణ-కొండపాక

కుకునూరుపల్లి మండలం లగుడారం గ్రామంలో బీసీ జిల్లా అధ్యక్షుడు కందూరి ఐలయ్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగిపోవాలని సూచించారు. కార్యక్రమంలో పిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ నరేందర్, మహిపాల్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన శివనామ స్మరణ



నవతెలంగాణ-మద్దూరు

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మద్దూరు, దూల్మిట్ట, మండలంలోని అన్ని గ్రామాలలో శివనామ స్మరణతో భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దూల్మిట్ట, మండలంలోని బెక్కల్ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయానికి భక్తులు అధికంగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా భక్తులు ఉపవాసం జాగారాలు చేశారు

ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్న చైర్మన్ దంపతులు



నవతెలంగాణ-గజ్వేల్

మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ శివాలయంలో గజ్వేల్ ఉమామహేశ్వర శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గజ్వేల్ పజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న.రాజమౌళి గుప్తా, సిద్దిపేట జిల్లా వాలీబాల్ అసోసియేషన్ నేతి చిన్న సంతోష్ గుప్త దంపతలు స్థానిక ఉమామహేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ పరమశివుని కరుణా కటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, ఆ శివుడు అందరిని మంచిగా చూడాలని పరిపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ ప్రజలందరికీ మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

కిటకిటలాడిన దేవాలయాలు



నవతెలంగాణ-నంగునూరు

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా నంగునూరు మండలం వివిధ గ్రామాల్లోని దేవాలయాల్లో ఉదయం నుంచి భక్తులతో కిటకిటలాడాయి. నంగునూరు, సిద్దన్నపేట మగ్దుంపూర్,నర్మెట, మైసంపల్లి, కోనాయిపల్లి, రాజగోపాల్ పేట, పాలమాకుల, ముండ్రాయి, బద్దిపడగ, అక్కెనపల్లి, ఘణపూర్, గట్లమల్యాల, ఖాతా తదితర గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయాల సమీపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఒగ్గుకథ, హరికథలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో పురోహితులు, మాజీ, తాజా ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని కోటిలింగాల ఆలయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు శివునికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరమ శివుని దయతో కాళేశ్వరం నీళ్లతో ఈ ప్రాంతం పాడి పంటలతో వర్ధిల్లాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించానన్నారు. ఈ పర్వదినం రాష్ట్ర ప్రజలందరూ ఏంతో భక్తి శ్రద్దలతో నిర్వహించుకుంటున్నారని, అందరికి శుభం జరగాలని ఆ శివుణ్ణి వేడుకున్నారు.

మహిళలకు సన్మానం



నవతెలంగాణ-సిద్దిపేట

అంతర్జాతీయ మహిళ దినోత్సవ సందర్భంగా స్థానిక 28వార్డులో మాజీ టీపీసీసీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ వహీద్ ఖాన్ అంగన్వాడీ టీచర్ల, ఆశవర్కర్, బి ఎల్ ఓ, మహిళా సంఘ నాయకురాలిని శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం 6గ్యారంటీలను అమలు చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎక్స్ అఫీషియల్ సభ్యులు రుక్సార్ ఖనం పాల్గొన్నారు.

5

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 09 మార్చి 2024 | www.navatelangana.com

ఘనంగా శివరాత్రి వేడుకలు

- ఎడ్ల బండ్లతో ఊరేగింపు
- శివ, మల్లన్న ఆలయాల్లో ప్రత్యేక పూజలు దర్శించుకున్న జడ్పీటీసీ దంపతులు



నవతెలంగాణ-మర్కుక్

శివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని దామరకుంట, మర్కుక్, కర్కపట్ల, పాములపర్తి తదితర గ్రామాల్లోని శివ, మల్లన్న, రామలింగేశ్వర, ఉమామహేశ్వర ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నరసన్నపేటలోని మల్లన్న దేవాలయంలో మర్కుక్ జడ్పీటీసీ దంపతులు యెంబరి మంగమ్మ, రాంచంద్రం యాదవ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు మాధవి రాజిరెడ్డి, భాస్కర్, లక్ష్మీ రాములు గౌడ్, మాజీ ఉప సర్పంచులు కృష్ణవేణి శ్రీశైలం, భారతమ్మ, కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ పత్తి స్వప్న వెంకటేశ్,, మాజీ ఎంపీటీసీ నర్సింలు, నాయకులు సాయిని మహేష్, పత్తి నర్సింలు, బింగి శ్రీశైలం యాదవ్, లింగం, కుమార్, కొమురయ్య తదితరులున్నారు.

కుట్టు మిషన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే హరీశ్‌రావు

కృతజ్ఞతలు తెలిపిన మండల మహిళలు



నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ప్రత్యేక చొరవతో మహిళలకు కుట్టు శిక్షణ ఇప్పించారు. శిక్షణ పొందిన వారందరికీ సిద్దిపేటలో శుక్రవారం జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకు మండల తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ పార్టీ మండల, గ్రామ నాయకులు, మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

గజ్వేల్‌కు మరింత సులువైన ప్రయాణం

- సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం ప్రశంసనీయం
- రాజీవ్ రహదారి కారిడార్‌తో ప్రయోజనం



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర రాజధానికి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న గజ్వేల్ పట్టణంకు రాజీవ్ రహదారి కారిడార్‌తో మరింత ప్రయోజనం చేకూరుతుంది. సులువుగానూ ప్రయాణం చేయవచ్చు. గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రం సహకారంతో జాతీయ రహదారి ఎలివేటెడ్ కారిడార్ శంకుస్థాపన చేయాలని పీఎంకు విన్నవించిన సంగతి తెలిసిందే. ఈ కారిడార్ సికింద్రాబాద్ నుంచి రామగుండం వరకు వయా ఒంటిమామిడి, ములుగు, వర్గల్, గజ్వేల్ మీదుగా రామగుండం వరకు సులువైన ప్రయాణాన్ని కలిగిస్తుంది. గత ప్రభుత్వం ఈ కారిడార్ కోసం పదేండ్లుగా ప్రయత్నం చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం దిగిరాలేదు. సికింద్రాబాద్ జూబ్లీ బస్టాండ్ నుంచి షామీర్‌పేట్ వరకు రక్షణ శాఖకు సంబంధించిన ఆస్తులు ఉండటం వల్ల దీనిపై నిర్ణయం తీసుకునేందుకు దాదాపు 40 ఏండ్లు పట్టింది. ఉమ్మడి రాష్ట్రంలో 1995లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సైతం కొంత ప్రయత్నం చేసినప్పటికీ ఫలించలేదు. దాంతో ఆ సమయంలో జూబ్లీ బస్ స్టేషన్‌ను ఎన్టీఆర్ అక్కడ నిర్మించాలని రాజకీయ పరిశీలకులు ఇప్పటికీ చర్చించుకోవడం కనిపిస్తుంది. ఆ తర్వాత వచ్చిన ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నం చేయలేకపోయినా మెట్రో ప్రయత్నంలో ముందడుగు వేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినా బీఆర్ఎస్ ప్రభుత్వ సమయంలోనూ కేంద్ర ప్రభుత్వం అనుమతులు నిరాకరించింది. ఇటీవల ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనం కోసం చేస్తున్న ప్రయత్నంలో భాగంగా కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలను కొనసాగించాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో 40 ఏండ్ల కల నెరవేరే అవకాశముందని గజ్వేల్ ప్రాంత వాసులు భావిస్తున్నారు.

గజ్వేల్ నియోజకవర్గంకు చెందిన ప్రజాప్రతినిధులు, వ్యాపారులు నిత్యం హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాలకు సొంత వాహనాలతో పాటు కూరగాయల వ్యాపారులు, రైతులు అల్వాల్ రైతు బజార్‌కు, బేగంబజార్, సుల్తాన్ బజార్ తదితర ప్రాంతాలకు వ్యాపారపరంగా వెళుతుంటారు. ముఖ్యంగా పాడి పశువు రైతులు, కూరగాయల రైతులు సికింద్రాబాద్‌పై ఆధారపడి క్రయవిక్రయాలు జరుపుకుంటారు. ద్విచక్ర వాహనాలు, టెంపుల్, ఆటోలో వెళుతూ వ్యాపారాలు చేసుకుని తిరిగి వస్తుంటారు. ట్రాఫిక్ మూలంగా గంటల తరబడి ప్రయాణం చేయవలసి వస్తుంది. అంతేకాకుండా ద్విచక్ర వాహనాల మీద ప్రయాణించి అనేకమంది రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులుగా మిగిలిన ఘటనలూ ఉన్నాయి. మరికొందరు ప్రాణాలను సైతం వదిలారు. ఈ సంఘటనలో గజ్వేల్ ప్రాంత వాసులే ఎక్కువగా నష్టం జరిగిందని ప్రజలు గుర్తు చేస్తున్నారు. ఈ పద్దెనిమిది కిలోమీటర్ల రోడ్డు పూర్తయితే ఆ రోడ్డు వెంబడి ప్రయాణించే ప్రయాణికులకు చాలావరకు ప్రయాణం సుఖాంతంగా జరుగుతుందని అందరూ భావిస్తున్నారు. రింగ్ రోడ్డు ఉన్నప్పటికీ కేవలం శామీర్‌పేట్ జంక్షన్ వరకే పరిమితం కావడంతో కొంతవరకు ఉపయోగమున్నా రాజీవ్ రహదారి కారిడార్ అంత ప్రయోజనం మాత్రం ఉండదని ప్రజలు అంటున్నారు. ప్రస్తుతం గజ్వేల్ పట్టణంలో సికింద్రాబాద్ జూబ్లీ బస్టాండ్ వరకు 65 కిలోమీటర్ల దూరం ఉన్నది. కానీ ట్రాఫిక్ మూలంగా జూబ్లీ బస్టాండ్ నుంచి అల్వాల్ దాటాలంటేనే 45 నిమిషాల సమయం పడుతుంది. అల్వాల్ నుండి గజ్వేల్ పట్టణానికి మరో గంట, గంటంపావు తీసుకుంటుంది. రోడ్లు పూర్తిగా ఇరుకుగా ఉండటం వల్ల నిరంతరం వేలాది వాహనాలు రాకపోకలతో ట్రాఫిక్ అంతరాయంతో ప్రయాణికులు ఎన్నో కష్టాలు పడుతున్నారు. ఆరు లైన్ల రోడ్డు పూర్తి అయితే ట్రాఫిక్ ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయి. గజ్వేల్ నియోజకవర్గానికి ముఖద్వారం వంటిమామిడి కావడంతో ప్రస్తుతం వంటిమామిడికి గంట పడుతుంది. కారిడార్ ఆరు లైన్లతో పూర్తయితే కేవలం అల్వాల్ నుంచి గజ్వేల్ పట్టణానికి 35 నిమిషాల్లో చేరుకోవచ్చు. అదే వంటిమామిడి వరకు 25 నిమిషాలు మాత్రమే పడుతుందని స్థానికులు అంటున్నారు. అక్కడినుండి గజ్వేల్ నిమిషాల్లో చేరుకోవచ్చని భావిస్తున్నారు. ఏది ఏమైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల స్థానికుల్లో హర్షకేతనాలు వినిపిస్తున్నాయి.

త్వరలో మహిళలకు వడ్డీలేని రుణాలు

ములుగు కాంగ్రెస్ మండల అధ్యక్షులు గంగిశెట్టి శ్రీనివాస గుప్తా



నవతెలంగాణ-ములుగు

త్వరలో మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ములుగు మండల అధ్యక్షులు గంగిశెట్టి శ్రీనివాస గుప్తా స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అందరికీ శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. మహిళా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

మహిళా అధ్యాపకులకు ఘన సన్మానం



నవ తెలంగాణ - సిద్దిపేట

తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహిళా అధ్యాపకులను పట్టణంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనక చంద్రం మాట్లాడుతూ.. ఎన్నో అవరోధాలను ఎదుర్కొంటూ, అవమానాలను భరిస్తూ రెండు దశాబ్దాలుగా ప్రభుత్వ కళాశాలల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న మహిళా అధ్యాపకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న బడుగు, బలహీన వర్గాలతో పాటు అగ్రవర్ణ పేద విద్యార్థుల భవిష్యతుకు బంగారు బాటలు వేస్తున్న మహిళా అధ్యాపక సోదరీమణులకు ధన్యవాదాలు చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి నంట శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ధరిపల్లి నగేష్, మహిళా కార్యదర్శి రమాదేవి, డిగ్రీ కళాశాల రాష్ట్ర నాయకులు సువర్ణా దేవి, వనజా రెడ్డి, జిల్లా కోశాధికారి రాజు, మహిళా అధ్యాపకులు జ్యోతి, పుణ్యవతి, రాజ్యలక్ష్మి, శారద, హస్నా తబస్సు, షబానా, అర్చన తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో అబాకస్ పోటీల్లో నైతిక్‌కు ఐదవ స్థానం



నవ తెలంగాణ - మిరుదొడ్డి

రాష్ట్రస్థాయిలో అబాకస్ పోటీల్లో ఐదవ స్థానంలో నిలిచిన శేరుపల్లి నైతిక్‌ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. దుబ్బాకలోని సరస్వతి గ్లోబల్ స్కూల్‌లో విద్యార్థులకు అబాకస్‌లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్టు పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ తెలిపారు. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అబాకస్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని పాఠశాల గౌరవ సభ్యులు లక్ష్మీనారాయణ, చింత నాగేందర్, నల్ల శ్రీనివాస్.. వెయ్యి రూపాయల నగదుతో పాటు మెడల్స్ అందజేసి అభినందించారు. ఇలానే ఉత్తమ ప్రతిభ కనబరిచి ముందుకు సాగాలని నల్ల శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యాదగిరి, బాబా, హరీష్, కవిత, సంధ్య పలువురు పాల్గొన్నారు.

క్రీడా పోటీలతో మానసిక శారీరక దృఢత్వం

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మెన్



నవతెలంగాణ - సిద్దిపేట అర్బన్

క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆనందం కూడా కలుగుతుందని సీఏసీఎస్ చైర్మెన్ చింతల శ్రీనివాస్, సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి ఉపసర్పంచ్ సంతోష్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలో రిటైర్డ్ టీచర్ చింతల ఐలయ్య యాదవ్ పేరుతో స్మారక క్రికెట్ పోటీలను చింతల శ్రీనివాస్ ప్రారంభించారు. క్రీడా పోటీలు మూడు రోజులపాటు కొనసాగుతున్నాయని, గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు.

విద్యను మించిన ఆయుధం లేదు

కాలాన్ని పెట్టుబడిగా వాడుకోవాలి

జీవితంలో మార్పు కావాలంటే ఓర్పు కావాలి

ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మహమ్మద్ సుల్తాన ఉమర్



నవ తెలంగాణ-రాయపోల్

బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో మార్పు రావాలంటే విద్యను ఆయుధంగా నమ్ముకొని ముందుకు సాగాలని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు, సామాజిక ప్రజా సేవకులు మహమ్మద్ సుల్తాన ఉమర్ తెలిపారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలం శౌరిపూర్ గ్రామానికి చెందిన చెన్న రాజుకు ఇటీవల వెలువడిన గురుకుల ఉపాధ్యాయ నియామకాల్లో ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యాడు. ఆయనను ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదరికం జయించడానికి విద్య ఆయుధంగా వాడుకోవడం ద్వారా ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. డబ్బులు పెట్టుబడిగా పెట్టి వ్యాపారం చేయలేని వారు కాలాన్ని పెట్టుబడిగా పెట్టి పట్టుదలతో విద్యపైకి మళ్లీస్తే తప్పకుండా మార్పు సాధ్యమవుతుందని స్పష్టంచేశారు. ఒక్క రోజుతో జీవితంలో మార్పు సాధ్యం కాదని, ఓపికగా ముందుకు సాగితే జీవితంలో మార్పు అదే వస్తుందని తెలిపారు. మారుమూల గ్రామంలో చదువు కొనసాగించి, పట్టుదలతో ఉద్యోగం సాధించిన చెన్న రాజును యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. విద్యా ద్వారానే అంబేద్కర్ ప్రపంచ మేధావిగా పేరు పొందారని, ఆయన నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. సమ సమాజ నిర్మాణం కోసం విద్య పునాదిగా ఉపయోగ పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, రాయపోల్ మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, ఫౌండేషన్ కోశాధికారి మహమ్మద్ ఉమర్, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పులికాశి రమేష్‌కు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం చౌటపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పులికాశి రమేష్ పెళ్లిరోజు సందర్భంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేండ్లు ఆనందంగా జీవించాలని ఆశీర్వదించారు.

వైభవంగా మహా శివరాత్రి మహోత్సవాలు

మర్పడగ క్షేత్రంలో పూజలు చేసిన అడిషనల్ కలెక్టర్

ఎఫ్‌డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి

మండలంలోని పలు శివాలయాల్లో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ - కొండపాక

మండలంలోని పలు దేవాలయాల్లో మహాశివరాత్రి మహోత్సవాలు వైభవంగా జరిగాయి. మర్పడగ క్షేత్రంలో, కొండపాక రుద్రేశ్వరాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మర్పడగ విజయదుర్గ సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రాన్ని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. వీరికి క్షేత్ర నిర్వాహకులు హరినాథ శర్మ సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కొండపాక రుద్రేశ్వరాలయం, ఆనంద నిలయం ఆవరణలోని అష్టాదశ పీఠ సహిత ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ట్రస్టు ప్రతినిధి వెంకటరమణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పూజలు చేశారు. అలాగే మండలంలోని దుద్దెడ, సిరసనగండ్ల, బందారం తదితర గ్రామాల్లోని శివాలయాల్లో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నూనె కుమార్, మర్పడగ ఉత్సవ కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, రాజిరెడ్డి, సురేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కొండపాకలో డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి, ట్రస్ట్ ప్రతినిధులు రేని కింది బాలయ్య, మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం

ఐద్వా చేర్యాల పట్టణ కార్యదర్శి శోభ



నవతెలంగాణ-చేర్యాల

మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఐద్వా చేర్యాల పట్టణ కార్యదర్శి ఇప్పకాయల శోభ విమర్శించారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సమాజంలో మహిళల సమానత్వానికి ఐద్వా కొన్నేండ్లుగా పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో మహిళలపైన ఏదో ఒక చోట దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్లలు బయటికి వెళ్లాలంటేనే భయపడుతున్నారని తెలిపారు. ఆడపిల్లలు అంటేనే కుటుంబం నుంచి సమాజం వరకు వివక్షత చూపుతున్నారని తెలిపారు. మహిళలంతా పురుషులతో సమానంగా నడిచినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో పాక లావణ్య, లక్ష్మీ, సోనీ, సుధ, పావని, నర్సవ్వ, పోచవ్వ, కనక లక్ష్మీ, సునిత, విజయ, భవాని, లత, భూమిక తదితరులు పాల్గొన్నారు.

కోటిలింగాలలో ఘనంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

శివనామస్మరణతో ఆలయంలో భక్తుల కోలాహలం

పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి దంపతులు



నవతెలంగాణ-తొగుట

మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని రాంపూర్ కోటి లింగాల ఆలయం భక్తులతో కిటకిటలాడింది. శుక్రవారం కోటి రుద్రాక్ష సహిత స్ఫటిక లింగేశ్వర స్వామికి సందర్శకులు పెద్ద సంఖ్యలో హాజరై అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధిదేవత ప్రత్యాధిదేవత సహిత నవగ్రహ ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలూ ఘనంగా నిర్వహించారు. చెరుకు బాలమ్మ బాలకృష్ణారెడ్డి కళ్యాణ భవన్‌లో శ్రీ భవానీ చంద్రమౌళీశ్వరుల కళ్యాణ మహోత్సవంను శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి, శ్రీశ్రీ మధుసూదనానంద సరస్వతి స్వామి మార్గనిర్దేశనంతో అత్యంత వైభవంగా నిర్వహించారు. కళ్యాణ



మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. అనంతరం పల్లకీ సేవ జరిపించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాయి. ఉపవాసం ఉన్న భక్తులు సాయంత్రం పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని వారి ఉపవాస దీక్షను విరమించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణతో అలంకరించారు. అదేవిధంగా మండలంలోని వెంకట్రావు పేట శివాలయంలో, కాన్గల్ దుబ్బా రాజేశ్వరలయంలో, ఎల్లారెడ్డి పేటలో త్రిలింగేశ్వర ఆలయంలో, గుడికందులలో శివాలయం శివనామ స్మరణతో మార్మోగాయి. ఆయా గ్రామాల్లో సందర్శకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో మోటర్లు కాలిపోతున్నాయి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



నవతెలంగాణ -సిద్దిపేట రూరల్

కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలతో మోటర్లు కాలిపోతున్నాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. శుక్రవారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా నారాయణరావుపేట మండల కేంద్రంలోని బుగ్గ రాజేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మోటార్ వైడింగ్ షాపును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యుత్తులో ఓల్టేజి సమస్యతో పాటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని కరెంట్‌తో రైతులు కష్టాపడుతున్నారని అన్నారు. ఒకవైపు రిపేరు కోసం రూ.15 వేల వరకు ఆర్థిక భారం, మరొకవైపు నీళ్ళు అందక పంటలు ఎండుతున్నట్టు రైతుల బాధను వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతు బంధు అందరికీ అందలేదని, ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని ఆరోపించారు. కేసీఆర్ ఉండగా నీళ్ళు, కరెంట్‌కు టెన్షన్ లేదని తెలిపారు.

నవతెలంగాణ- గజ్వేల్

కాంగ్రెస్ వస్తే కరెంటు కష్టాలు వస్తాయని ముందు ఊహించినట్టే మూడు నెలల పాలన పూర్తి కాకముందే రోజుకు విద్యుత్ ఆరు ట్రిప్పులవుతుందని ఎఫ్‌డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. శుక్రవారం తొగుట మండలం తుక్కాపూర్ సమీపంలో ఓ కార్యక్రమానికి వస్తున్న క్రమంలో కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను రైతులు ట్రాక్టర్‌పై తీసుకపోతుండగా గమనించి వారితో ప్రతాప్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక నిమిషం కూడా విద్యుత్ విరామం జరగకుండా 24 గంటల విద్యుత్ సరఫరా చేశామని రైతులు గుర్తు చేస్తున్నట్టు చెప్పారు. మూడు నెలల కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తికాకముందే రోజుకు ఆరుసార్లు లో ఓల్టేజ్‌తో ట్రిప్పులు విద్యుత్ వస్తుందని రైతులు చెబుతున్నారని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్లు పేలుపోవడం, కాలిపోవడంతో వరి పొలాలు ఎండిపోతున్నాయన్నారు. కేసీఆర్ సారథ్యంలో రైతులకు విద్యుత్‌తో పాటు సాగునీరు నిరంతరంగా అందించామని, ఆ సమయంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏనాడూ అర ఎకరం వరి కూడా ఎండిపోలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో ఎక్కడ చూసినా ఎండిపోయిన చెరువులు, కుంటలు, వరి పొలాలు కనిపిస్తున్నాయన్నారు. రైతుల మెడకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉరితాలు పేనుతోందని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు.



జీరో కరెంట్ బిల్లులు అందజేత



నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామంలో గృహ జ్యోతి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గృహ వినియోగదారులకు జీరో కరెంట్ బిల్లులను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నంగునూరు మండల నాయకులు ద్యాగల రాజు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అమలు చేస్తుందని చెప్పారు. ఈ నెల 11న సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభిస్తారన్నారు.




నవతెలంగాణ-ములుగు

గృహ జ్యోతి పథకంలో జీరో విద్యుత్ బిల్లుల ద్వారా మండల వ్యాప్తంగా ఎంతో మందికి ఉపయోగ జరుగుతుందని దాచారం రాజు జీడికంటి స్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని మామిడాల్ గ్రామంలో జీరో విద్యుత్ బిల్లులను తీసి ప్రజలతో కలిసి సంతోషం వ్యక్తం చేశారు. ఉచిత విద్యుత్తు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకంలో ఎలాంటి సమస్యలు తలెత్తినా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అర్హులందరికీ ఈ పథకం వర్తించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు

కాశీ లింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని ఆలయాలు శివ నామస్మరణతో మారుమోగాయి. శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాల ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు చేసి భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి పండుగ వేడుకలను వైభవంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన జాగారం పాటించడం తరతరాల అనవాయితీగా సాగుతోంది. కాశీ లింగేశ్వర స్వామి ఆలయంలో.. మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఇటీవల కాశీ లింగేశ్వర స్వామి ఆలయంలో స్థిర ప్రతిష్టాపన మహోత్సవాలు వైభవంగా నిర్వహించడంతో అభివృద్ధి కమిటీ సభ్యులు ఆలయంలో మహాశివరాత్రి పండుగ వేడుకల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కాశీ లింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక హోమం, అభిషేకం, లింగోద్భవ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని భక్తులు అధిక సంఖ్యలో హాజరై దర్శనం చేసుకున్నారు.

పార్థివేశ్వర దేవాలయంలో 3రోజుల పాటు ఉత్సవాలు

నవ తెలంగాణ-రాయపోల్

మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రాయపోల్ మండలంలోని పలు గ్రామాల్లోని దేవాలయాలను రంగురంగుల విద్యుత్కాంతి దీపాలతో సుందరంగా, వైభవంగా తీర్చిదిద్దారు. రాయపోల్ మండల కేంద్రంలో పార్థివేశ్వర దేవాలయంలో ఉదయం నుంచి గణపతి పూజ, కలశ స్థాపన, దీక్షాధారణ, వాస్తు పూజ, నవగ్రహ పూజ, శుద్ధి పుణ్యాహవాచనం, పంచామృత రుద్రాభిషేకం, హారతి, పుష్ప అర్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. రామారం గ్రామంలో మహా దేవాలయాన్ని శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబు చేశారు. పంచామృత రుద్రాభిషేకం, లింగోద్భవ కాలంలో రుద్రాభిషేకం, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, ఉత్సవ విగ్రహం ఊరేగింపు జరిపారు. శనివారం ఉదయం 5:30 గంటలకు రుద్ర హోమం, తదుపరి శివ కళ్యాణం, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, ఆశీర్వచనం, అనంతరం అన్నదాన ప్రసాదం, ఆదివారం ఉదయం 6:00 గంటలకు రథోత్సవం నిర్వహించనున్నట్టు ఆలయ నిర్వాహకులు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి సందర్శకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.



ఎమ్మెల్సీ కవితకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు



నవతెలంగాణ - ములుగు : ఏ జెడ్ ఫౌండేషన్ చైర్మెన్ జుబేర్ పాషా.. ఎమ్మెల్సీ కవితను కలిసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్సీ కవిత స్వగృహంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు.

ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

పొట్లపల్లి స్వయంభు రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్, ఎమ్మెల్సీ మధుసూదన చారి, మాజీ ఎంపీ వినోద్



నవతెలంగాణ -హుస్నాబాద్ రూరల్

వచ్చే ఏడాది సుభిక్షంగా వర్షాలు కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి స్వయంభూ శ్రీ రాజరాజేశ్వర స్వామిని ఎమ్మెల్సీ మధుసూదన చారి, మాజీ ఎంపీ వినోద్ కుమార్‌తో కలిసి ఆయన స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్‌పర్సన్ ఐలేని అనితా రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మెన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, ఎంపీపీలు లకవత్ మానస, మాలోత్ లక్ష్మి బిల్ నాయక్, కౌన్సిలర్ బోజు రమాదేవి రవీందర్, వాళ్ల నవీన్ సుప్రజా, ఐలేని మల్లికార్జున్ రెడ్డి, గవ్వ వంశీధర్ రెడ్డి, మార్క శ్యాంసుందర్ గౌడ్‌లు పాల్గొన్నారు.